# నివాస్ న్యూస్

## తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 489 ఎడిటర్ : బజ్జూర్ల శ్రీనివాస్, బుధవారం.15.10.2025 పేజీలు :6 వెల : రూ.4



## రిపోర్టర్లు కావలెను

నివాస్ న్యూస్ దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ క్రైమ్ రిపోర్టర్లు నియోజక వర్గాల వారీగా ఆర్ సి ఇన్‌చార్జిలు మరియు రిపోర్టర్లు కావలెను

ఫోన్ నెంబర్ : 8099995078
97058 52875

నివాస్ న్యూస్ డిజిటల్ పేపర్ కోసం స్కాన్ చేయండి





## 16న తెలంగాణ క్యాబినెట్ భేటీ బీసీ రిజర్వేషన్ల కోటాపై చర్చ




**హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 14**

గురువారం ( అక్టోబర్ 16 ) తెలంగాణ క్యాబినెట్ భేటీ కానుంది. సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరగనున్న ఈ క్యాబినెట్ భేటీలో కీలకం అంశాలు చర్చకు రానున్నట్లు తెలుస్తోంది. ఈ సమావేశంలో ప్రధానంగా బీసీ రిజర్వేషన్ల కోటా అంశంపై చర్చించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. బీసీ రిజర్వేషన్ల కోటాపై హైకోర్టు స్టే, సుప్రీంకోర్టులో వేసిన పిటిషన్ పై చర్చించనుంది మంత్రివర్గం. పంచాయితీ ఎన్నికలు, జీవో 9పై హైకోర్టు స్టే విధించిన క్రమంలో ఈ భేటీ ప్రాధాన్యతను సంతరించుకుంది. స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న క్రమంలో ప్రజల్లోకి వెళ్లేందుకు ఎలాంటి నిర్ణయం తీసుకోవాలన్న అంశంపై క్యాబినెట్ భేటీలో చర్చించే అవకాశం ఉంది. బీసీ రిజర్వేషన్ల కోటాపై సుప్రీంకోర్టులో వచ్చే తీర్పును బట్టి ఎలాంటి నిర్ణయం తీసుకోవాలన్నది క్యాబినెట్ చర్చించే అవకాశం ఉంది.బి దీంతో పాటు రాష్ట్రంలో వరి, పత్తి కొనుగోలు సెంటర్లకు సంబంధించిన అంశం కూడా చర్చించే అవకాశం ఉంది. జూబ్లీహిల్స్ ఉపఎన్నికపై కూడా క్యాబినెట్ చర్చించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ప్రభుత్వం ఏర్పడ్డాక జరుగుతున్న రెండో ఉపఎన్నిక కావడంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న కాంగ్రెస్ జూబ్లీహిల్స్ స్థానాన్ని కైవసం చేసుకోవడంపై ఫోకస్ పెట్టింది. అంతే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా రోడ్ల మరమ్మత్తులకు నిధుల కేటాయింపులు వంటి కీలక అంశాలు క్యాబినెట్ భేటీలో చర్చకు వచ్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

## పల్లె పండగ విజయం తాలూకా స్ఫూర్తిని కొనగా కొనసాగించేలా ఉండాలి ఉప ముఖ్యమంత్రి

ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ అక్టోబర్ 14 పల్లె పండగ విజయం తాలూకు స్ఫూర్తిని కొనసాగించేలా పల్లె పండగ 2.0 ప్రణాళికలు ఉండాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సూచించారు. ఆంధ్రప్రదేశ్ గ్రామీణ ముఖచిత్రం సంపూర్ణంగా మారేలా ఈ ప్రణాళికలు ఉండాలని తెలిపారు. మంగళవారం క్యాంపు కార్యాలయంలో పల్లె పండగ 2.0పై పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సమీక్షలో రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శ్రీ శశిభూషణ్ కుమార్, కమిషనర్ శ్రీ కృష్ణతేజ, ఒ.ఎస్.డి. శ్రీ వెంకటకృష్ణ , ఇంజనీరింగ్ చీఫ్ పంచాయతీరాజ్ శ్రీ బాలు నాయక్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



## హైకోర్టు స్టేపై సుప్రీంలో పిటిషన్ నేడే విచారణ!



**హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 14**

బి సి రిజర్వేషన్ల అంశంలో హైకోర్టు స్టేపై 50పేజీల సమగ్ర సమాచారంతో ప్రభుత్వం సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. ప్రధానంగా ఇందిరా సాహ్నీ వర్సెస్ యూనియన్ గవర్నమెంట్ కేసును రిఫరెన్స్ చూపింది. రాజకీయ రిజర్వేషన్లకు ఈ తీర్పు అడ్డంకి కాదని ప్రస్తావించింది. 50% రిజర్వేషన్ల క్యాప్ దాటొద్దని చెప్పినా అది విద్య, ఉపాధి రంగాలకే పరిమితమని గుర్తు చేసింది. ఈ పిటిషన్ ఇవాళ విచారణకు వచ్చే అవకాశముంది.













# కొత్తగూడెం ప్రభుత్వ హాస్టల్ భవనం పరిశీలించిన జిల్లా కలెక్టర్



నివాస్ న్యూస్ కొత్తగూడెం

కొత్తగూడెం పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, నేతాజీ రామవరం ప్రాంగణంలో 100 మంది విద్యార్థుల కోసం నిర్మించబడిన వసతి గృహ భవనాన్ని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మంగళవారం సందర్శించారు. వసతి గృహాన్ని వినియోగించుకునే అవకాశాలను పరిశీలించి, అవసరమైన ప్రతిపాదనలు సమర్పించాలని బీసీ సంక్షేమ మరియు ఎస్సీ సంక్షేమ శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఇందుకు అనుగుణంగా అంచనాలను సిద్ధం చేయాలని ఇంజనీరింగ్ శాఖ అధికారులకు సూచనలు ఇచ్చారు. అనంతరం కలెక్టర్ నేతాజీ రామవరం ప్రభుత్వ ఉన్నత పాఠశాల భవనాలను కూడా పరిశీలించారు. పాఠశాల భవనాలకు తక్షణమే మరమ్మత్తులు చేయుటకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఇంజనీరింగ్ శాఖ అధికారులను ఆదేశించారు. తరగతి గదిలో విద్యార్థులతో ముచ్చటించి, వారి నోట్ పుస్తకాలను పరిశీలించారు. పాఠశాలలో అవసరమైన చిన్నపాటి మరమ్మత్తులను పాఠశాల నిధుల ద్వారా చేయించుకోవాలని హెచ్ ఎం ద్రౌపది కు సూచించారు. పాఠశాల పరిసరాలను శుభ్రంగా ఉంచడంతో పాటు మొక్కల సంరక్షణను ఆపీసీ స్వచ్ఛ మిత్రుల సహకారంతో క్రమం తప్పకుండా నిర్వహించాలని సూచించారు. అదేవిధంగా పాఠశాల స్థల సరిహద్దులను గుర్తించి కంచె ఏర్పాటు చేయుటకు చర్యలు తీసుకోవాలని కొత్తగూడెం తహసీల్దార్‌కు ఆదేశించారు. ఈ సందర్భనలో జిల్లా బీసీ సంక్షేమ అధికారి విజయలక్ష్మి, ఎస్సీ సంక్షేమ అధికారి శ్రీలత, బీసీ గురుకుల ప్రాంతీయ అధికారి రాంబాబు, జిల్లా విద్యాశాఖ సమన్వయకర్తలు సతీష్ కుమార్, సైదులు, టీజీడబ్ల్యూడీసీ ఇంజనీర్లు చారి, రాజగోపాల్ పాల్గొన్నారు.

# తెలంగాణ ధరణి నుదుటిపై వెలుగు జిలుగుల కాంతిని ధారపోసిన తెలంగాణ ధన పేద ప్రజల గుండె చప్పుడు కేసీఆర్

## తెలంగాణ ఉద్యమకారుడు రామలింగం.




నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం.నాలుగున్నర కోట్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షను సఫలం చేయడం లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాజకీయ ఉద్దండుల మనస్సు గెలిచిన జన నాయకుడు కేసీఆర్ దేశ చరిత్రలో అత్యంత కీలకమైన పాత్ర తనదైన ముద్రను వేశారు పార్లమెంట్ సాక్షిగా అటు బీజేపీ ఇటు కాంగ్రెస్ నాయకుల నుంచి మేధావులు విద్యార్థులు కార్మికులు కర్షకులు అన్ని రంగాల్లో విశేష కృషి చేసిన మహనీయులను సైతం మరచిపోని మహా నాయకుడు కేసీఆర్ తెలంగాణ రాష్ట్ర రైతాంగాన్ని కి ప్రపంచం అబ్బురు పోయేలా అందించిన ఆ రైతు బంధు తో అను నిత్యం రైతు కుటుంబంలో సంతోషాన్ని ఇచ్చిన నాయకుడు కేసీఆర్ ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన ఫార్ములా ట్యుటోరియల్ ద్వారా ఐ టీ రంగాన్ని అభివృద్ధి చేయాలనే ఉద్దేశంతో అను నిత్యం పని చేసిన అభివృద్ధి మాంత్రికుడు మన మహా నాయకుడు కేసీఆర్ దార్శనికమైనా ధన ధాన్య రాసులతో జనం గుండెల్లో పెట్టుకొని చూసుకుంటానని హామీ ఇవ్వడం పేదోడి ఆరోగ్య సమస్యలపై దృష్టి పెట్టిన జయ జన నాయకుడు కేసీఆర్ ప్రకృతి ఒడిలో అల్లారు ముద్దుగా రాబోవు కాలంలో ఎదిగే యువతరం కోసం నిరంతరం ప్రతి సంవత్సరం మొక్కల పెంపకం పై చేసిన ఆలోచన నిజంగా అద్భుతమే మేనమామ మెజార్టీ ప్రజల కోసం నిరంతరం కళ్యాణ లక్ష్మి చెక్కులు చెక్కు చెదరకుండా ఇంటికి పంపిన ఘనత కేసీఆర్ అవ్వతాతల నుండి అడుక్కునే వారి వరకు అందరికి నేనే భరోసా అని చాటి చెప్పిన మహోన్నత వ్యక్తి కేసీఆర్ కరెంటు తీగలకు బట్టలు అరెసుకోవాలి అన్న ఆనాటి ఆంధ్రప్రజల అభిమానాన్ని సైతం గెలిచి నిరంతరం నాలుగున్నర కోట్ల ప్రజల కు 24 గంటల కరెంటు ఉచితంగా ఇచ్చిన విజయ నాయకుడు కేసీఆర్ ప్రపంచ చరిత్రలో లిఖించదగ్గ కాళేశ్వరం ప్రాజెక్టుతో తెలంగాణ భూమాతను ఆకుపచ్చ శోభితమై అలరించే రైతన్న పెదవుల్లో చిరునవ్వే సాక్ష్యమై పాలించిన పరమేశ్వరుడు కేసీఆర్ ఈ కార్యక్రమంలో పాల్గొన్న రుద్రసముద్రం రామలింగం తెలంగాణ ఉద్యమకారుడు అజయ్ అక్షయ్ వరుణ్ సురేష్ ఉన్నారు

# ప్రభుత్వ భూములు అక్రమిస్తే కటిన చర్యలు!! ఖమ్మం రూరల్ మండల ఆర్.ఐ ప్రసాద్

నివాస్ న్యూస్ ప్రతినిధి

ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని బారుగూడెం గ్రామంలో ప్రభుత్వ భూమి సర్వే నెంబర్ కొందరు ప్రైవేటు వ్యక్తులు ఫెన్సింగ్ వేసి విలువైన భూమిని ఆక్రమించాలని ప్రయత్నం చేయగా విశ్వాసనీయ సమాచార వర్గాల ద్వారా సమాచారం అందడంతో సత్వరమే స్పందించిన రెవెన్యూ అధికారులు ఆర్.ఐ ప్రసాద్ ఆధ్వర్యంలో సర్వే నిర్వహించి భూమిని స్వాదీనం చేసుకోవడం జరిగింది. అదే విధంగా ప్రభుత్వ భూమినీ ఆక్రమించాలని చూస్తే ఎంత పెద్దవారినైనా వదిలే ప్రసక్తే లేదని,ఆక్రమణలు తొలగించడమే కాకుండా ఆక్రమణలకు పాల్పడ్డ వారిపై క్రిమినల్ చర్యలు తీసుకుంటామని మండల రెవెన్యూ అధికారి రాంప్రసాద్ హెచ్చరించారు . ఇది ఇలా ఉండగా ఒకవైపు రూరల్ మండల రెవెన్యూ




అధికారులు ప్రభుత్వ భూమినీ ఆక్రమించుకున్న అక్రమార్కుల భరతం పడుతుంటే పక్కనే ఉన్న అర్బన్ మండలంలో వందల కోట్ల ఎన్నెస్పీ భూములు ఆక్రమణకు గురై,లీజులు ముగిసినప్పటికీ ఆ భూములను స్వాధీనం చేసుకోవడానికి ప్రయత్నిస్తున్న ఇరిగేషన్ అధికారులకు అర్బన్ మండల రెవిన్యూ అధికారులు సహకరించక పోవడం పలు అనుమానాలకు తావిస్తోంది

# కుటుంబ ప్రధాన జీవనాధారదారుడు (మహిళ/పురుషుడు) మరణించిన సందర్భంలో, కుటుంబ పోషణ నిమిత్తం బాధిత కుటుంబానికి ఒకేసారి రూ. 20,000/- (ఇరవై వేలు రూపాయలు మాత్రమే) సహాయంగా అందించబడుతుందని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

నివాస్ న్యూస్ / మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అక్టోబర్ 14 మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా. జాతీయ కుటుంబ ప్రయోజన పథకం ( ఎన్ ఎఫ్ బి ఎస్) కేంద్ర సహాయం ఎన్ ఎస్ ఏ పి లో దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న కుటుంబాలకు, వారి కుటుంబ ప్రధాన జీవనాధారదారుడు (మహిళ/పురుషుడు) మరణించిన సందర్భంలో, కుటుంబ పోషణ నిమిత్తం బాధిత కుటుంబానికి ఒకేసారి రూ. 20,000/- (ఇరవై వేలు రూపాయలు మాత్రమే) సహాయంగా అందించబడుతుందని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కుటుంబ ప్రధాన జీవనాధారదారుడి వయస్సు 18 సంవత్సరాలకు మించి 60 సంవత్సరాల లోపు ఉన్న వారు మరణించిన సందర్భంలోఈ పథకం కుటుంబ ప్రధాన జీవనాధారదారుడు పై ఆధారపడి ఉన్న జీవిత భాగస్వామి మైనర్ పిల్లలు, పెళ్లికాని కుమార్తెలు మరియు ఆధారపడిన తల్లిదండ్రులు, మైనర్ సోదరులు/సోదరీమణులు కుటుంబంగా పరిగణిస్తూ బాధిత కుటుంబానికి ఒకేసారి 20 వేలరూపాయలు ఆర్థిక సహాయంగా అందించడం జరుగుతుందన్నారు. తెల్ల రేషన్ కార్డు కలిగి ఉన్న కుటుంబం మాత్రమే ఎన్ ఎఫ్ బి ఎస్ కింద అర్హత కలిగి ఉండి వితంతువు మరియు/లేదా మైనర్ పిల్లలను ఎస్ సి / ఎస్ టి గృహాలకు చెందిన కుటుంబాలు, మైనర్ పిల్లలు అనాథలుగా ఉన్న కుటుంబాలకు, ఒకరు లేదా అంతకంటే ఎక్కువ మంది మైనర్ పిల్లలు వైకల్యంతో ఉన్న కుటుంబాలకు, ఒకే ఒక్క బిడ్డ ఆడపిల్ల



అయిన కుటుంబాలకు, ఒకటి లేదా అంతకంటే ఎక్కువ మంది మైనర్ పిల్లలు అందరూ బాలికలే ఉన్న కుటుంబాలకు, ఒకే బిడ్డ ఉన్న కుటుంబాలకు, ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు, మైనారిటీలు మరియు బిసి / ఓసి వర్గాలకు చెందిన కుటుంబాలకు ఈ పథకం ద్వారాప్రయోజనం కలుగుతుందని తెలిపారు. అర్హులైన వారు పరిధిలోని మండల తహసీల్దారు కార్యాలయంలో దరఖాస్తు చేసుకొని కేంద్ర ప్రభుత్వం జాతీయ కుటుంబ ప్రయోజనం పథకం కింద లబ్ది పొందాలని ఆ ప్రకటనలో కలెక్టర్ సూచించారు.

# జాతీయ అథ్లెటిక్స్ లో శ్రీతేజ కు స్వర్ణ పతకం.

## అభినందించిన భద్రాద్రి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్



నివాస్ న్యూస్ కొత్తగూడెం (ప్రతినిధి హేమశ్రీ)

అథ్లెటిక్స్ ఫెడరేషన్ అఫ్ ఇండియా అద్వర్యం లో ఒరిస్సా రాష్ట్రం భేవనేశ్వర్, కళింగ స్టేడియం లో నిన్న ముగిసిన 40 వ జాతీయ జూనియర్ అథ్లెటిక్ ఛాంపియన్షిప్ లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కారకగూడెం కు చెందిన తోలెం శ్రీ తేజ తెలంగాణ రాష్ట్రం కు ప్రతినిత్యం వహిస్తూ హెప్టాత్లోన్ ఈవెంట్ లో 4654 పాయింట్లు సాధించి జాతీయ స్టయి లో బంగారు పతకం గేలుపొందారని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ కే.మహీధర్ తెలిపారు.ఆగష్టు లో ప్రయోగరాజ్ లో జరిగిన జాతీయ అథ్లెటిక్ పోటీలలో కూడా శ్రీ తేజ స్వర్ణ పతకం గలుపొందినని ఈ సందర్భముగా శ్రీతేజ మాట్లాడుతు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ శ్రీ జితేష్ వ్ పాటిల్ మరియు జిల్లా క్రీడల అధికారి ప్రోత్సాహంతో ఈ స్వర్ణ పతకం గేలుపొందానని వారికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భముగా జిల్లా క్రీడల అధికారి ఎం.పరంధామరెడ్డి శ్రీ తేజ ను జిల్లా అథ్లెటిక్స్ కోచ్ నాగేందర్ ను అభినందించారు. శ్రీ తేజ జాతీయ చీఫ్ కోచ్ ద్రోణాచార్య అవార్డు గ్రహీత నాగపురి రమేష్ వద్ద ప్రత్యేక శిక్షణ క్రమంగా పొందుతున్నారని మహీధర్ తెలిపారు .

# వీధి దీపాలు లేక కాలనీవాసుల ఇక్కట్లు


## సామాజిక కార్యకర్త మహేష్ గౌడ్.



నివాస్ న్యూస్ ప్రతినిధి.నారాయణపేట జిల్లా ఉట్కూరు.మండల పరిధిలోని బిజ్వార్ గ్రామ బీసీ కాలనీలో వీధి దీపాలు లేక కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సామాజిక కార్యకర్త మహేష్ గౌడ్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.పంచాయతీ సిబ్బంది ఏడాదిన్నర నుంచి వీధి దీపాలు అమర్చకుండా పాత వాటినే బిగించి చేతులు దులిపేసుకున్నారని అక్కడక్కడ పేరుకు మాత్రం కొన్నింటిని అమర్చారని అవి కూడా పెట్టిన కొన్ని రోజుల వరకే వెలిగి అనంతరం పాడైపోయాయని తెలిపారు.కాలనీని ఆనుకొని పంట పొలాలు ఉండడంతో పాటు,ఇటీవల కురిసిన వర్షాలకు డ్రైనేజీలలో నీరు చేరిందని,రాత్రి సమయంలో విషపూరిత సర్పాలు,పురుగులు సంచరిస్తున్నాయని చీకటి సమయంలో ఏం జరుగుతుందోనని కాలనీవాసులు భయపడుతున్నారని తక్షణమే సంబంధిత అధికారులు స్పందించి కొత్త వీధి దీపాలను అమర్చి కాలనీవాసుల ఇబ్బందులను తొలగించాలని మహేష్ గౌడ్ డిమాండ్ చేశారు.

# మాగనూరు మండల. కేంద్రంలో.కమ్మేసిన మంచు దుప్పటి

నివాన్ న్యూన్ ప్రతినిధి .నారాయణపేట.జిల్లా కొత్త నియోజకవర్గ మాగనూర్ మండలం. చలికాలం ప్రారంభం కావడంతో ఉష్ణోగ్రతలు పడిపోతున్నాయి. దీంతో పగటివేళ వాతావరణం పూర్తిగా చల్లగా మారింది. మాగనూరు మండలం నల్లగట్టు ప్రధాన రహదారి 167పై పొగ మంచు మంగళవారం ఉదయం చూపరులను కనువిందు చేసింది. మసక వెలుతురులో వాహనదారులు లైట్లు వేసుకొని వాహనాలు నడుపుతున్నారు. కాగా చలికాలంలో వాకింగ్ చేసేవారు, ఆస్తమా రోగులు తగు జాగ్రత్తలతో బయటికి రావాలని వైద్యులు సూచిస్తున్నారు.



# ఐద్వా జాతీయ మహాసభలను జయప్రదం చేయాలి

## బీరంగూడ లో మహాసభల కరపత్రం విడుదల...

అమీన్పూర్ అక్టోబర్ 14 (నివాస్ న్యూస్ ప్రతినిధి) అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం 14వ జాతీయ మహాసభలు 2026 జనవరి 25 నుండి 28,వరకు హైదరాబాద్ నగరంలో జరగనున్నాయని ఐద్వా జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు జి సునీత,నాయిని లలిత అన్నారు.ఈరోజు అమీన్పూర్ మండలం బీరంగూడ లో మహాసభల కరపత్రాన్ని ఐద్వా సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో విడుదల చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఐద్వా జాతీయ మహాసభలు మొదటిసారిగా జరుగుతున్నాయని,దేశ నలుమూలల నుండి 1000 మంది ప్రతినిధులు హాజరవుతున్నారని అన్నారు.నాలుగు రోజులపాటు జరిగే ఈ మహాసభలలో దేశవ్యాప్తంగా మహిళలు ఎదుర్కొనే ప్రధాన సమస్యలు చర్చించి భవిష్యత్ కార్యాచరణ,మహిళా ఉద్యమాలకు,దిశా నిర్దేశం చేయనున్నారని తెలిపారు.జాతీయ సంఘమైన ఐద్వా,మహిళల సమాన హక్కులు, విద్య,వైద్యం,బాల్యవివాహాల నిషేధం,వరకట్న వేధింపుల నిరోధానికి,పని ప్రదేశంలో లైంగిక వేధింపులు,స్థానిక సంస్థల్లో 50 శాతం రిజర్వేషన్లు తదితర సమస్యలపై అనేక పోరాటాలు




చేసిందని అన్నారు.ఈ మహాసభల సందర్భంగా మహిళల స్వేచ్ఛ, సమానత్వం,ఉపాధి,అధిక ధరలు,అణిచివేతలకు వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగా మహిళలను,బాలికలను చైతన్యవంతం చేస్తూ సెమినార్లు,సదస్సులు,చర్చ గోస్టులు నిర్వహించడం జరుగుతుందని అన్నారు.మహిళా ఉద్యమాన్ని మరింత బలోపేతం చేసేందుకు అభ్యుదయవాదులు, శ్రేయోభిలాషులు,సోదర ప్రజానీకం,ఆర్థికంగా సహకరించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో సుజాత,మల్లేశ్వరి,పద్మావతి, సరస్వతి, చుక్కాకుల సుజాత, లావణ్య,లక్ష్మి,శివ పార్వతి తదితరులు పాల్గొన్నారు.

# వాలీబాల్ ట్రయల్స్ ఎంపికలో కిన్నెరసాని స్పోర్ట్స్ స్కూల్ విద్యార్థులు ప్రతిభ

## రాష్ట్ర స్థాయి వాలీబాల్ ఛాంపియన్‌షిప్‌లో అవకాశం

నివాస్ న్యూస్ కొత్తగూడెం

రుద్రంపూర్ లోని సెయింట్ జోసెఫ్ స్కూల్‌లో అక్టోబర్ 14న జరిగిన అండర్-17 ఎన్‌జీఎఫ్‌ఐ జిల్లా వాలీబాల్ ఎంపిక ట్రయల్స్‌లో కిన్నెరసాని స్పోర్ట్స్ స్కూల్ విద్యార్థులు మెరుగైన ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ ఎంపికల ద్వారా కిన్నెరసాని స్పోర్ట్స్ స్కూల్‌కు చెందిన విద్యార్థులు ఎస్.స్యామ్యూల్, వై. రిషి వర్మ,కె.రాజు,వి.సిద్ధు,ఎం. రామ్‌చరణ్ రాష్ట్ర స్థాయి 69వ ఎస్‌జీఎఫ్‌ఐ తెలంగాణ వాలీబాల్ ఛాంపియన్‌షిప్‌లో పాల్గొననున్నారు.ఈ పోటీలు అక్టోబర్ 16 నుంచి 18 వరకు సంగారెడ్డి, హైదరాబాద్‌లో జరగనున్నాయి. కిన్నెరసాని స్పోర్ట్స్



స్కూల్ వాలీబాల్ కోచ్ జి. వాసు మాట్లాడుతూ .."మా విద్యార్థులు జిల్లా స్థాయిలో మెరుగైన ప్రదర్శన కనబరిచి రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడం ఆనందంగా ఉంది. రాష్ట్రస్థాయిలో కూడా మంచి ఫలితాలు సాధిస్తారని నమ్ముతున్నాను" అన్నారు. ఎంపికైన విద్యార్థులను ఎస్.ఓ, ఏ టి డి ఓ,ఏఎస్.ఓ,హెచ్.ఎం, పి.డి, పి.ఇ.టి, డిప్యూటీ వార్డెన్ మరియు బోధనా సిబ్బంది తదితరులు అభినందించారు.

# బలపాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ

**జిల్లా వైద్యశాఖ అధికారి డాక్టర్ బి. రవి రాథోడ్**



మహబూబాబాద్,కురవి అక్టోబర్ 14(నివాస్ న్యూస్):మంగళవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి రవి రాథోడ్ బలపాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా వైద్యాదికారి అక్కడి వైద్య సేవల అమలును సమగ్రంగా పరిశీలించారు. ఆయన ముందుగా అవుట్ పేషెంట్ (ఓపి) విభాగాన్ని సందర్శించి, రోగులకు అందిస్తున్న వైద్య సేవల విధానాన్ని ప్రత్యక్షంగా గమనించారు. ఈ సందర్భంగా రోగులతో మాట్లాడి, వారికి అందుతున్న సేవలపై అభిప్రాయాలను తెలుసుకున్నారు. రోగులు ఎదుర్కొంటున్న సమస్యలను సవివరంగా ఆరా తీసి, తక్షణ పరిష్కారానికి సంబంధిత అధికారులకు సూచించారు. అలాగే సిబ్బందితో సమావేశమై, సేవా ధోరణి, రికార్డు నిర్వహణ, ఔషధాల సరఫరా, శుభ్రత మరియు వ్యాధి నివారణ చర్యల అమలు వంటి అంశాలపై సమీక్ష జరిపారు. వైద్య సిబ్బందికి రోగుల పట్ల మరింత శ్రద్ధ, మర్యాద మరియు సేవాభావంతో వ్యవహరించవలసిందిగా సూచించారు. ప్రజలకు సమయానికి, నాణ్యమైన వైద్య సేవలు అందించాలని పేర్కొన్నారు. అదేవిధంగా ఆరోగ్య కేంద్రం ప్రాంగణంలో పరిశుభ్రత, రికార్డు నిర్వహణ, ల్యాబ్ సేవలు, మాతా–శిశు ఆరోగ్య సేవలు, వ్యాక్సినేషన్ కార్యక్రమాలు, ప్రజారోగ్య కార్యక్రమాల పురోగతిపై ఆయన ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని,అన్ని జాతీయ ఆరోగ్య మిషన్ (ఎన్ హెచ్ఎం) కార్యక్రమాలు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది సమగ్రంగా అమలు చేయాలని, ప్రతి కార్యక్రమం లక్ష్యాలు పూర్తిగా నెరవేర్చబడేలా కృషి చేయాలని ఆయన ఆదేశించారు.ఈ కార్యక్రమంలో స్థానిక వైద్యాధికారి డాక్టర్ స్రవంతి, అనిల్ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో విద్యార్థుల దుస్థితి.

**ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో విద్యార్థులు తీవ్రమైన ఇబ్బందులు**
**పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్ ఆవేదన.**



**మహబూబాబాద్, అక్టోబర్ 14 (నివాస్ న్యూస్):**

మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో విద్యార్థులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ప్రతి విద్యార్థికి కార్పొరేట్ స్థాయిలో విద్యా సదుపాయాలు కల్పిస్తామని చెప్పి మాట నిలబెట్టుకోలేదని ఆయన మండిపడ్డారు. మంగళవారం ఒక ప్రకటనలో మాట్లాడుతూ ఆయన చెప్పారు ః "గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల లేమి విద్యార్థుల భవిష్యత్తును చీకటిలో నెడుతోంది. వసతి గృహాల్లో ఫ్యాన్లు లేక, కరెంటు స్విచ్‌బోర్డులు దెబ్బతిని ఉండటం వల్ల విద్యార్థులు తీవ్రమైన వేడిని తట్టుకోలేక రాత్రంతా నిద్రలేక అవస్థలు పడుతున్నారు. పాఠశాల తరగతి గదుల్లో కూడా ఫ్యాన్ సౌకర్యం లేక విద్యార్థులు చెమటలు పట్టే పరిస్థితి నెలకొంది" అని వివరించారు. పాఠశాల హాస్టల్ ఆవరణలో రాత్రివేళల్లో ఒక్క లైట్ కూడా వెలగడం లేదని, చీకటిలో విద్యార్థులు భయంతో బయటకు రాలేకపోతున్నారని తెలిపారు. బాత్రూంలలో కూడా టాప్స్ పాడైపోవడంతో నీటి సౌకర్యం దాదాపు నిలిచిపోయిందని, లైట్లు లేకపోవడంతో చిన్నారులు రాత్రివేళల్లో అవస్థలు పడుతున్నారని పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్ అన్నారు. "హాస్టల్ గదులు మురికితో నిండిపోయి దుర్వాసన వస్తోంది. పరిశుభ్రత కోసం స్వీపర్లు లేకపోవడంతో పిల్లలు అనారోగ్యానికి గురవుతున్నారు. మంచినీటి టాప్స్ పాడైపోవడంతో విద్యార్థులు అవస్థలు పడుతున్నారు. ఇది చాలా దారుణం" అని ఆయన తీవ్రంగా విమర్శించారు. కొన్ని ఆశ్రమ పాఠశాలల్లో విద్యార్థులు నేలపై కూర్చొని భోజనం చేయాల్సి వస్తోందని, భోజనం నాణ్యత సరిగా లేక విద్యార్థులు అర్ధాకలితో తరగతులకు హాజరవుతున్నారని తెలిపారు. "ఇలాంటి పరిస్థితులు కొనసాగితే గిరిజన విద్యార్థుల ఆరోగ్యం ప్రమాదంలో పడుతుంది. తక్షణమే అధికారులు స్పందించి పాఠశాలల్లో అన్ని సదుపాయాలు కల్పించాలి" అని ఆయన డిమాండ్ చేశారు. పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్ రాష్ట్ర ప్రభుత్వం, గిరిజన సంక్షేమ శాఖను ఉద్దేశించి, మాట్లాడుతూ "గిరిజన పిల్లలు చదువుకుంటున్న పాఠశాలల్లో చీకటిని తొలగించండి. ఫ్యాన్లు, లైట్లు, నీటి సదుపాయాలు, పరిశుభ్రతా సిబ్బంది ః ఇవన్నీ మానవ హక్కుల భాగం. వెంటనే చర్యలు తీసుకోకపోతే పిడిఎస్యు తరఫున ఉద్యమం ప్రారంభిస్తాం" అని హెచ్చరించారు.

# ఉదయం పూట పారిశుధ్య కార్యక్రమం దమ్మాయిగూడ మున్సిపల్





**నివాస్ న్యూస్ / మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కీసర అక్టోబర్ 14**

దమ్మాయిగూడ మున్సిపల్ కమిషనర్ ఎన్. వెంకటరెడ్డి ఈ రోజు కీసర పరిధిలో విస్తృత పర్యటన నిర్వహించారు. ఉదయం పూట ప్రారంభమైన ఈ పర్యటనలో ఆయన మొదట పారిశుద్ధ్య కార్యక్రమాలను ప్రత్యక్షంగా పరిశీలించారు. ప్రధాన రహదారులు, కాలనీలు, మార్కెట్ ప్రాంతాలు వంటి చోట్ల శుభ్రత స్థాయిని పరిశీలించి పారిశుద్ధ్య సిబ్బందికి తగిన సూచనలు జారీ చేశారు. ప్రతి వార్డులో శుభ్రతకు ప్రాధాన్యతనిస్తూ, మురుగు నీటి పారుదల, చెత్త సేకరణ, హరితహార కార్యక్రమాలు సమర్థవంతంగా అమలు చేయాలని ఆదేశించారు. తదనంతరం అంకిరెడ్డిపల్లి గ్రామంలోని రచ్చబండ వద్ద గ్రామ పెద్దలు, స్థానిక ప్రజలతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రధానంగా రోడ్డు వెడల్పు, గుంతలు, డ్రైనేజీ సదుపాయాలపై ప్రజలు తమ సమస్యలను వివరించారు. కమిషనర్ ప్రతి సమస్యను శ్రద్ధగా విని, త్వరితగతిన పరిష్కార చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. గ్రామ అభివృద్ధికి ప్రజల సహకారం ఎంతో అవసరమని ఆయన ప్రస్తావించారు. తరువాత స్వచ్ఛ ఆటో డ్రైవర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ , ఆటో డ్రైవర్ల వివరాలను ఆన్లైన్‌లో ప్రొఫైల్ చేయుటకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రతి డ్రైవర్ వివరాలు సమగ్రంగా నమోదు చేయడం వల్ల పారిశుద్ధ్య సేవల పర్యవేక్షణ సులభమవుతుందని ఆయన పేర్కొన్నారు. స్వచ్ఛ ఆటో సేవలు ప్రజా ఆరోగ్యానికి పునాది అని, అందరూ తమ బాధ్యతను నిబద్ధతతో నిర్వర్తించాలని సూచించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్యాలయ సిబ్బంది, ఫీల్డ్ సిబ్బంది, పుర ప్రముఖులు, సామాజిక కార్యకర్తలు పాల్గొన్నారు. ముప్ప రామారావు, తదితరులు కమిషనర్ తో కలిసి పర్యటనలో పాల్గొని ప్రజల సమస్యలను వినిపించారు. కమిషనర్ ఈ సందర్భంగా మాట్లాడుతూ, "శుభ్రతే శ్రేయస్సుకు ప్రతీక. ప్రతి ప్రాంతం శుభ్రంగా ఉండేలా మనందరం బాధ్యతగా వ్యవహరిస్తేనే దమ్మాయిగూడ మున్సిపాలిటీ ఆదర్శంగా నిలుస్తుంది" అని పేర్కొన్నారు. దమ్మాయిగూడ మున్సిపాలిటీ ప్రచార విభాగం

# యువ ఇంజనీరింగ్ అధికారులు గిరిజనాభివృద్ధికి పూలబాటలు వేయాలి : సూపరింటెండింగ్ ఇంజనీర్ ఆర్.డి. ఫణికుమారి





**భద్రాద్రి కొత్తగూడెం, వరంగల్: నివాస్ న్యూస్ వరంగల్**

ఉమ్మడి ఖమ్మం, వరంగల్ జిల్లాల గిరిజన ఇంజనీరింగ్ శాఖాధికారుల సమావేశం వరంగల్ సర్కిల్ కార్యాలయంలో జరిగింది.ఈ సమావేశంలో సూపరింటెండింగ్ ఇంజనీర్ శ్రీమతి ఆర్.డి. ఫణికుమారి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. "గిరిజన ప్రాంతాల అభివృద్ధి కోసం ప్రతి అధికారి చిత్తశుద్ధితో పనిచేయాలి. పెండింగ్‌లో ఉన్న పనులను వెంటనే ప్రారంభించి పూర్తి చేయాలి. యువ ఇంజనీర్లు తమ ప్రతిభతో గిరిజనాభివృద్ధికి దోహదం చేసి శాఖకు మంచి పేరు తేవాలి" అని సూచించారు. అదేవిధంగా ఐటిడిఏ ఏటూరునాగారం, భద్రాచలం పరిధిలోని అన్ని ఇంజనీరింగ్ కార్యాలయాలు, జరుగుతున్న పనుల పర్యవేక్షణ కోసం ప్రత్యేక రూట్ మ్యాప్ రూపొందించాలని భద్రాచలం ఈఈ మధుకర్, ఏటూరునాగారం ఈఈ వీరబాద్రంలకు ఆదేశాలు జారీ చేశారు. సమావేశం అనంతరం కొత్తగా బాధ్యతలు స్వీకరించిన సూపరింటెండింగ్ ఇంజనీర్ ఆర్.డి. ఫణికుమారికి ఉమ్మడి ఐటిడిఏ భద్రాచలం ఈఈ మధుకర్ ఆధ్వర్యంలో ఘన సన్మానం నిర్వహించారు.

# ఢిల్లీ గూగుల్ 'భారత్ ఏఐ శక్తి' కార్యక్రమం



**ఢిల్లీ/ఆంధ్ర ప్రదేశ్ నివాస్ న్యూస్ అక్టోబర్ 14**

కేంద్ర ప్రభుత్వ సహకారంతో ఏపీలో మరిన్ని ప్రాజెక్టులు రాబోతున్నాయి. డిజిటల్ హబ్‌గా దేశానికి కూడా మంచి గుర్తింపు వస్తుంది. గూగుల్ విశాఖలో అడుగుపెట్టడం సంతోషదాయకం.రాష్ట్రంలోపెట్టుబడులకుకొదవే లేదు.విజనరీ నాయకుడు చంద్రబాబు నాయకత్వంలో మరిన్ని ప్రాజెక్టులు రాబోతున్నాయి : మంత్రి నారా లోకేష్

# రాష్ట్రస్థాయి ఫోటోగ్రఫీ, షార్ట్ ఫిల్మ్ మరియు విద్యార్థులకు వ్యాస రచన పోటీలకు ఆహ్వానం: జిల్లా ఎస్పీ వినీత్ ఐపీఎస్




నివాస్ న్యూస్ ప్రతినిధి. నారాయణపేట జిల్లా.అక్టోబర్ 21 పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం పోలీస్ ఫ్లాగ్ డే.ను పురస్కరించుకొని జిల్లా పరిధిలో గల ఔత్సహిక ఫోటోగ్రాఫర్లకు ఫోటోగ్రఫీ మరియు షార్ట్ ఫిల్మ్ కు సంబంధించి, మరియు విద్యార్థులకు వ్యాస రచన పోటీలకు సంబంందించి తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయిలో పోటీలను నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఐపీఎస్ ఒక ప్రకటనలో తెలిపారు. పోలీస్ ఫ్లాగ్ డే సందర్భంగా పోలీస్ అమరవీరుల ప్రాణత్యాగాలను స్మరిస్తూ ఈనెల 21 న వారోత్సవాలు నిర్వహించబడుతాయని ఈ పోటీలకు విద్యార్థులతో పాటు, యువత ఔత్సాహిక ఫోటోగ్రాఫర్లు ఉత్సహంగ పాల్గొనాలని అన్నారు. ఇందులో భాగంగా పోలీసుల త్యాగాలు, పోలీసు విధుల్లో ప్రతిభను తెలిపే విధంగా ఉండే ఇటీవల కాలంలో తీసిన 3 ఫోటోలు మరియు తక్కువ నిడివి 3 నిమిషాలు గల షార్ట్ ఫిలిమ్స్ తీసి రాష్ట్రస్థాయి పోటీల కోసం ఈనెల 25వ తేదీలోపు జిల్లా పోలీస్ కార్యాలయంలో సంబంధిత షార్ట్ ఫిల్మ్ లోడ్ చేసిన పెన్ డ్రైవ్, 10 8 సైజ్ ఫోటోలను పోలీస్ పిఆర్వో కు అందజేయాలన్నారు. ఈ పోటీలకు నామినేషన్లు పంపించే ఔత్సహికులు మూడనమ్మకాలు, ఇతర సామాజిక రుగ్మతలు అత్యవసర సమయాల్లో పోలీసులు స్పందన. ప్రకృతి వైపరిత్యాల్లో పోలీసుల సేవ ఇతర సందర్భాల్లో పోలీసుల కీర్తి ప్రతిష్టలను. సైబర్ నేరాలు ఈవ్టీజింగ్, ర్యాగింగ్ మత్తు పదార్థాల సేవనం వాటి అనర్ధాలు పెంపొందించే అంశాలకు సంబంధించి గత సంవత్సరం 2024 అక్టోబర్ నుండి ప్రస్తుత సంవత్సరం అక్టోబర్ నెల ఇప్పటివరకు తీసిన మూడు ఫోటోలు, షార్ట్ ఫిల్మ్ మాత్రమే పంపించాల్సి వుంటుంది. ఈ నెల 25 వ తారీఖు లోపు జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలోని పి ఆర్ ఓ సెక్షన్ నందు ఇవ్వాల్సి వుంటుందని అన్నారు.

విద్యార్థులకు వ్యాస రచన పోటీలు

పోలీస్ ఫ్లాగ్ డే సందర్భంగా తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఆన్లైన్ వ్యాసరచన పోటీ ఎస్సయ్ వ్రైటింగ్. కాంపిటీషన్ జరుగుతుందని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ పోటీలు మూడు భాషల్లో తెలుగు, ఇంగ్లీష్, ఉర్దూ భాషల్లో 6వ తరగతి నుండి పీజీ వరకు ఉన్న విద్యార్థులు పాల్గొనవచ్చుఅని అన్నారు. విద్యార్థులు తమ వ్యాసాలను అక్టోబర్ 28 వ తేదీ లోగా సమర్పించాలని, ఉత్తమ ప్రతిభ కనబరిచిన ముగ్గురు విద్యార్థులను రాష్ట్రస్థాయికి ఎంపిక చేయడం జరుగుతుంది అని తెలిపారు

# తెలంగాణ రాష్ట్రం దాటి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లోకి ప్రవేశించిన సంగారెడ్డి శబరిమల మహాపాదయాత్ర..







సంగారెడ్డి, అక్టోబర్ 14, నివాస్ న్యూస్...ఆధ్యాత్మిక సాధనలో తొలి అడుగు మహోన్నత సంకల్పంతో వేసె అడుగు నవచైతన్యంతో సాగే అడుగు, నవ్యోదయం వైపు సాగే అడుగు, భగవత్ సన్నిధిలో నిలిపే అడుగు, జ్యోతిర్వాస్తు విద్యాపీఠం వ్యవస్థాపకులు శ్రీ మహేశ్వర శర్మ సిద్ధాంతి ఆశీస్సులతో శ్రీ సాహితీ రాము గురుస్వామి ఆధ్వర్యంలో సంగారెడ్డి నుండి శబరిమల సన్నిధానం వరకు సాగే మహోన్నతమైన అడుగు, అదే సంగారెడ్డి నుండి తిరుపతి, కాణిపాకం అరుణాచలం మీదుగా శబరిమల సన్నిధానం వరకు సాగే మహా పాదయాత్ర,ఇది మనిషిని మహోన్నతుడిగా మార్చే పరీక్ష, ఇది వ్యక్తిని మహా శక్తివంతుడిగా చేసే గొప్ప దీక్ష, ఇది మన సంకల్పానికి శ్రీ రాము గురుస్వామి అడుగులో అడుగు వేస్తూ ఆ శబరీశుని చేరే అద్భుత యాత్ర, ఈ పాదయాత్ర ముమ్మాటికి ఆ స్వామి ఆజ్ఞ లేనిదే మనం ఒక్క అడుగు కూడా వేయలేం ఇది పచ్చి నిజం, ఇది మనిషిని మహర్షిగా మార్చే జీవనయాత్ర, ఇది నీవేంటో నీ కర్తవ్యం ఏంటో తెలియజేసే ఆధ్యాత్మిక పాదయాత్ర, ఇది రాము గురుస్వామి తల్లిదండ్రుల ఆశీర్వాదంతో భార్యా పిల్లల ప్రోత్సాహంతో సంగారెడ్డి గురుస్వాముల ఆశీర్వాదంతో, శబరిమల మహా పాదయాత్ర ఐదుసార్లు వెళ్లాలని మనోసంకల్పంతో నడిపిస్తున్న భక్తి ఉద్యమం, ఈ యాత్ర మన లోని చెడు వ్యసనాలను దూరం చేసి ఆరోగ్యంతో పాటు లోక కళ్యాణం కోసం జరుగుతున్న భక్తి యాత్ర, ఈ యాత్ర ఊహకందని యాత్ర ఒకటి కాదు రెండు కాదు ఏకంగా 1600 కిలోమీటర్లు 50 రోజులు కఠిన పరిస్థితులను ఎదుర్కొని ఎముకలు కొరికే చలిలో పాదాలకు ఎన్ని ఇబ్బందులు వచ్చినా లక్షలాది అడుగులతో లక్ష్యాన్ని చేర్చే సంగారెడ్డి శబరిమలై మహాపాదయాత్ర మళ్ళీ మూడవ సారి సరిగ్గా అక్టోబర్ ఆరవ తారీఖున ప్రారంభమై పది రోజులు పూర్తి చేసుకొని తెలంగాణ రాష్ట్రం దాటి కర్నూలు వద్ద ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోకి అడుగు పెట్టింది అకౌంటిక దీక్ష పట్టుదలతో 29 మంది స్వాములు కఠిన పరీక్షలను ఎదుర్కొంటూ రోజుకు సుమారు 35 కిలోమీటర్లు ఏకధాటిగా నడుస్తూ1600 కిలోమీటర్లు తిరుపతి కాణిపాకం అరుణాచలం మీదుగా శబరిమలై వైపు దూసుకుపోతున్నారు. ఈ యాత్ర సుమారు 50 రోజులు జరుగుతుందని సాహితీ రాము గురుస్వామి తెలిపారు.

# స్విమ్మర్ ఎమ్.ఎ. రెహమాన్ కు ఇర్ఫానీ అవార్డు.

## ఖాక్ ఎ తైయిబా ఫౌండేషన్ తరపున నగదు పురస్కారం.





సంగారెడ్డి, అక్టోబర్ 14, నివాస్ న్యూస్...స్విమ్మింగ్ లో విశేష ప్రతిభ కనబరిచి జిల్లా,రాష్ట్ర స్థాయి పోటీల్లో పతకాలు సాధించి విజయవాడ,బెంగళూర్ లో జాతీయస్థాయిలో పాల్గొన్న సంగారెడ్డి పట్టణానికి చెందిన యువ స్విమ్మర్ మహమ్మద్ అబ్దుర్ రహమాన్ సిద్ధీఖ్ కు ఇర్ఫాని దర్గా పీఠాధిపతి హజ్రత్ హకీమ్ ఒమర్ బిన్ అహ్మద్ సజ్జద్ యే నషీన్ బార్గ ఇర్ఫానీ, స్థానిక ఎమ్మెల్యే తనయుడు బిఆర్ఎస్ సీనియర్ నాయకులు చింతా సాయినాథ్, టి యు డబ్ల్యూ జే ఐ జేయు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం ఏ కె పైసల్ చేతుల మీదగా ఇర్ఫానీ అవార్డు ను అందజేశారు అనంతరం శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత క్రీడలలో ముందుకు సాగి రాష్ట్రానికి, దేశానికి పేరు తెచ్చేలా కృషి చేయాలని సూచించారు. స్విమ్మింగ్ లో ప్రతిభ కనబరిచిన ఎమ్ ఎ రెహమాన్ క్రమశిక్షణతో, కష్టపడి సాధించిన విజయం అందరికీ ఆదర్శమని అభినందించారు. పేద కుటుంబం నుంచి వచ్చి మెడికల్ కాలేజీలో ఫ్రీ సీట్ సంపాదించిన మహమ్మద్ ఒబేద్ కు అదేవిధంగా స్విమ్మింగ్ లో ప్రతిభ కనబరిచిన మహమ్మద్ అబ్దుర్ రెహమాన్ సిద్ధిఖ్ లకు ఒక్కొక్కరికి 15 వేల చొప్పున 30 వెళ్ళ రూపాయలు ఖాక్ ఎ తైయిబా ఫౌండేషన్ తరపున మహమ్మద్ అలీ అసీర్ సాహబ్ నగదు పురస్కారాన్ని అందజేశారు.

# అంగన్వాడీల రాజీనామాల కోసం రాజకీయ ఒత్తిళ్లు

మాచర్ల : అంగన్వాడీలతో బలవంతపు రాజీనామాలు చేయించాలని రాజకీయ నాయకులు యత్నిస్తున్నారని, చిన్న ఉద్యోగుల పట్ల ఇలాంటి రాజకీయ వేధింపులను సత్వరం మానుకోవాలని ఆంధ్రప్రదేశ్ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) పల్నాడు జిల్లా గౌరవాధ్యక్షులు జి.మల్లేశ్వరి, అధ్యక్షులు ఎ.లక్ష్మీ ప్రసన్న, కార్యదర్శి డి.శాంతమణి డిమాండ్ చేశారు. డిసెంబర్ 31 నుండి జనవరి 4 వరకు విశాఖపట్నంలో జరిగే సిఐటియు అఖిల భారత 18వ మహాసభలను జయప్రదం కోసం వారు మాచర్ల ఐసిడిఎస్ పరిధిలోని ఐదు మండలాల్లోని అంగన్వాడీ సెంటర్లను సందర్శించారు. అంగన్వాడీలతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు.

# నకిలీ బిల్డర్ల దందా !

**నాగారం మున్సిపాలిటీలో నాసిరకం నిర్మాణాల అడ్డా - ప్రజల జీవితాలతో చెలగాటం**

**అధికారుల మౌనం, బిల్డర్లకు బలం - ఎలిఫెంట్ ఎక్స్‌టెండ్ వెంచర్‌పై స్థానికుల ఆగ్రహం**














**నివాస్ న్యూస్ మేడ్చల్ -మల్కాజిగిరి జిల్లా, అక్టోబర్ 14:**

నాగారం మున్సిపాలిటీ పరిధిలో బిల్డర్ల అడ్డగోలుతనానికి అడ్డుకట్ట వేయాల్సిన అవసరం ఉందని స్థానికులు మండిపడుతున్నారు. నిబంధనలు ఉల్లంఘిస్తూ, నాసిరకం నిర్మాణాలతో ప్రజల కష్టార్జిత డబ్బును దోచుకుంటున్న "నకిలీ బిల్డర్లు" అధికారుల మౌనాన్ని సద్వినియోగం చేసుకుంటున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ముఖ్యంగా గోధుమకుంట శివారులోని 'ఎలిఫెంట్ ఎక్స్‌టెండ్' వెంచర్ అక్రమాల అడ్డాగా మారిందని స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

రోడ్లపైనే నిర్మాణాలు – సెట్‌బ్యాక్ అనే పేరు లేకుండా!

నియమాలు ఏమిటి, సెట్‌బ్యాక్‌లు ఎందుకు అనే అవగాహన లేకుండా బిల్డర్లు రోడ్లపైనే ర్యాంపులు, మెట్లు కడుతున్నారు. దాంతో ప్రజా రవాణాకు తీవ్ర ఇబ్బందులు తలెత్తే పరిస్థితి ఏర్పడింది.

"ఇప్పుడు సైలెంట్‌గా చూసేస్తే, రేపు మున్సిపాలిటీనే వీధుల్లోకి వస్తుంది" అని స్థానికులు హెచ్చరిస్తున్నారు. ఈ నిర్మాణాలు మున్సిపల్ అధికారుల మద్దతు లేకుండా సాధ్యం కాదని, అందుకే ఇంత దారుణంగా కొనసాగుతున్నాయని వారు ఆరోపిస్తున్నారు.

హెచ్.ఎం.డీ.ఏ లేఅవుట్ పై అనుమానాలు

ఎలిఫెంట్ ఎక్స్‌టెండ్ వెంచర్‌కు హెచ్ఎండీఏ ఆమోదం ఉందా లేదా? అనేది పెద్ద ప్రశ్న.

స్థానికులు చెబుతున్నదేమిటంటే – మౌలిక సదుపాయాలు (రోడ్లు, పార్కులు, నీటి ట్యాంకులు, మురుగునీటి కాలువలు) లేకుండానే ఫైనల్ అప్రూవల్ ఎలా ఇచ్చారు? నియమాల ప్రకారం, మౌలిక సదుపాయాలు పూర్తయిన తర్వాతే హెచ్ఎండీఏ ఫైనల్ అప్రూవల్ ఇవ్వాలి. లేదంటే 10% ప్లాట్లను మార్ట్‌గేజ్ చేయాల్సిందే. కానీ ఇక్కడ సదుపాయాలు లేకుండా, మార్ట్‌గేజ్ ప్లాట్ల సమాచారం లేకుండా నిర్మాణాలు సాగిపోతుండడం ప్రజల్లో ఆగ్రహం రేపుతోంది.

'మేస్త్రీ' నుంచి 'బిల్డర్'గా – నకిలీ ధ్రువపత్రాలతో దోపిడీ!

"నిన్న వరకూ తాపీ పని చేసిన వారు, ఈరోజు బిల్డర్ పేరుతో మోసం చేస్తున్నారు" అని ప్రజలు ఆవేదన చెందుతున్నారు.

టి జి – ఆర్ ఈ ఆర్ ఏ రిజిస్ట్రేషన్ లేకుండా, ప్రభుత్వ గుర్తింపు లేకుండా, మున్సిపాలిటీ రిజిస్ట్రేషన్ లేకుండానే వీరు "బిల్డర్లు"గా మారిపోయారు.

తమ వద్దకు వచ్చిన కొనుగోలుదారులను ఆకట్టుకోవడానికి తక్కువ ధరకే ఇళ్లు కట్టిస్తామని చెప్పి నాసిరకం కట్టడాలు నిర్మిస్తున్నారు.

వీటిలో రెండు సంవత్సరాలకే గోడలు పగిలిపోవడం, వర్షకాలంలో నీరు చొరబడి గోడలంతా తడవడం, పునాది బలహీనంగా ఉండడం వంటి సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.

"లక్షలు పెట్టి కొన్న ఇల్లు రెండు ఏళ్ళకే చీలిపోతోంది… న్యాయం ఎవరివద్ద?" అని బాధితులు ప్రశ్నిస్తున్నారు.

ప్రజల డిమాండ్ – నకిలీ బిల్డర్లపై కఠిన చర్యలు తీసుకోండి

స్థానికులు ప్రభుత్వాన్ని మరియు మున్సిపల్ అధికారులను ఉద్దేశించి స్పష్టమైన డిమాండ్లు చేశారు:

నాగారం మున్సిపాలిటీ పరిధిలో ఎన్ని బిల్డర్లు అర్హులు అనే విషయాన్ని బహిర్గతం చేయాలి.

అర్హతలేని (నకిలీ) బిల్డర్లపై వెంటనే క్రిమినల్ కేసులు నమోదు చేయాలి.

నిబంధనలు ఉల్లంఘిస్తూ నిర్మాణాలు చేపడుతున్న వారిపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదో అధికారులు వివరణ ఇవ్వాలి.

రిజిస్ట్రేషన్, లైసెన్సింగ్ వ్యవస్థను కఠినంగా అమలు చేయాలి.

"ప్రజల జీవితాలతో ఆడుకునే ఈ నకిలీ బిల్డర్ల దందా ఆగాలి," అని స్థానికులు పిలుపునిస్తున్నారు.

ప్రభుత్వం ఈ అంశాన్ని సీరియస్‌గా తీసుకొని, న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

# అమీన్పూర్ డబల్ బెడ్ రూమ్ వాసులకు బస్సు సౌకర్యం కల్పించాలి

## -మియాపూర్ బస్ డిపో మేనేజర్ కు సిపిఎం వినతిపత్రం




అమీన్పూర్ అక్టోబర్ 14 (నివాస్ న్యూస్ ప్రతినిధి) అమీన్పూర్ మున్సిపాలిటీలోని 2 బి హెచ్ కె డిగ్నిటీ హౌసింగ్ కాలనీ వాసులకు బస్సు సౌకర్యం కల్పించాలని మియాపూర్ బస్ డిపో మేనేజర్ వెంకటేష్ కు కాలనీవాసులతో కలిసి సిపిఎం వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు నాయిని నర్సింహారెడ్డి మాట్లాడుతూ, డబల్ బెడ్ రూమ్ హౌసింగ్ కాలనీలో దాదాపు1500 కుటుంబాలు నివాసం ఉంటున్నాయని అన్నారు వీరంతా హైదరాబాద్ సిటీలోని అనేక ప్రాంతాలలో నివాసం ఉండేవారని, వీరికి ప్రభుత్వం అమీన్పూర్ లో ఇల్లు కేటాయించడంతో వచ్చినటువంటి పేదలని, అక్కడ పనులు చేసుకుంటున్న వీరికి ఇక్కడ నుండి పోవడానికి రావడానికి అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. చాలీచాలని వేతనాలతో పని చేస్తున్న వీరు ప్రైవేటు వాహనాలను ఎక్కడ ద్వారా పెద్ద ఎత్తున డబ్బులు ఖర్చు అవుతున్నాయని అన్నారు. రోజు వందలాదిమంది విద్యార్థులు, ప్రవేటు పరిశ్రమలలో, షాపింగ్ మాల్స్ లో,విద్యాసంస్థలలో, హాస్పిటల్స్ లో, కార్యాలయాలలో, ఇంటి పని వాళ్లు గా పనిచేస్తున్నారని అన్నారు. వీరికి వచ్చే జీవితంలో సగం ప్రయాణ ఖర్చులకే సరిపోతుందని ఆవేదన చెందారు. ప్రభుత్వం, ఆర్టీసీ అధికారులు వీరి ఇబ్బందులను గమనించి వెంటనే బస్సు సౌకర్యం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. మియాపూర్ బస్ డిపో మేనేజర్ వెంకటేష్, రూట్ ఇన్స్పెక్టర్ ప్రశాంత్ స్పందించి తప్పకుండా మీ సమస్య పరిష్కరించడం కోసం కృషి చేస్తానని పై అధికారుల దృష్టికి తీసుకెళ్తానని ఇప్పటికే మా బస్సులు బీరంగూడ పటేల్ గూడా వెళ్తున్నాయని ఆ రూట్ లో కూడా నడపడం కోసం ప్రయత్నం చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో సిపిఎం శ్రీనివాస్ రెడ్డి కాలనీవాసులు ధనరాజ్ వైవి రవి నగేష్ సతీష్ కుమార్ అబ్దుల్ హనీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 18న గ్రూప్ -2 అభ్యర్థులకు నియామక పత్రాల పంపిణీ




హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 14 ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా గ్రూప్-2 ఎంపికైన అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేయనున్నారు. ఈ కార్యక్రమం అక్టోబర్ 18న హైదరాబాద్ లోని శిల్పకళా వేదికలో జరుగనుంది. మొత్తం 782 మంది గ్రూప్-2 అభ్యర్థులు ఈ సందర్భంగా నియామక పత్రాలు స్వీకరించనున్నారు. ఈ కార్యక్రమం సజావుగా జరిగేలా మంగళవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు సమీక్షా సమావేశం నిర్వహించారు. అయితే, సర్టిఫికెట్ల పరిశీలనను వేగంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. అలాగే రెవెన్యూ, హోమ్, జీఏడీ శాఖల సమన్వయంతో ఏర్పాట్లు చేయాలని సూచించారు..

# కాకినాడ సెజ్ రైతులకు కూటమి ప్రభుత్వం ఊరట. కాకినాడ సెజ్‌కు రైతులు ఇచ్చిన భూములు వెనక్కి ఇవ్వాలని నిర్ణయం.




**కాకినాడ జిల్లానివాస్ న్యూస్**

అక్టోబర్ 14 రైతులు ఇచ్చిన 2,180 ఎకరాలు తిరిగి ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయం.. భూములను రైతులకు రిజిస్ట్రేషన్ చేసి ఇవ్వాలని రెవెన్యూశాఖ ఆదేశాలు. రైతుల వద్ద రిజిస్ట్రేషన్, స్టాంప్ డ్యూటీలు వసూలు చేయవద్దని ఆదేశాలు. ప్రభుత్వ నిర్ణయంతో 1,551 మంది రైతులకు లబ్ధి. ఉప్పాడ కొత్తపల్లి, తొండంగి మండలాల పరిధిలో భూములు. ఎన్నికల వేళ రైతులకు పవన్ కల్యాణ్ ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వం నిర్ణయం. హామీ నెరవేర్చినందుకు సీఎం చంద్రబాబు, మంత్రి అనగానికి కృతజ్ఞతలు తెలిపిన డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్.

# గూగుల్ సంస్థతో ఏపీ ప్రభుత్వం ఒప్పందం




**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ అక్టోబర్ 14**

కార్యక్రమంలో పాల్గొన్న సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్, పలువురు కేంద్రమంత్రులు. గూగుల్ వచ్చే పదేళ్లలో రూ. 80,000 కోట్లకు పైగా పెట్టుబడులు పెట్టనుంది. పారిశ్రామిక వేత్తలు విశాఖ వైపు ఆసక్తిగా చూస్తున్నారు. ఐటీ దిగ్గజ సంస్థ గూగుల్ విశాఖలో అడుగు పెడుతుంది: సీఎం చంద్రబాబు

# ఈనెల 16న కర్నూలు, నంద్యాల జిల్లాల్లో ప్రధాని మోదీ పర్యటన దృష్ట్యా ఆర్టీసీ ఏర్పాట్లు.



**ఢిల్లీ/ఆంధ్ర ప్రదేశ్ నివాస్ న్యూస్ అక్టోబర్ 14**

ప్రధాని పర్యటన దృష్ట్యా 3,300 బస్సులు ఏర్పాటు చేయాలని ఆర్టీసీ నిర్ణయం. కర్నూలు జిల్లా నన్నూరులో ప్రధాని సభ కోసం 3,070 ఆర్టీసీ బస్సులు. పలు నియోజకవర్గాల నుంచి ప్రజల తరలింపునకు బస్సులు ఏర్పాటు. ప్రధాని మోదీ శ్రీశైలం పర్యటన దృష్ట్యా 150 బస్సులు ఏర్పాటు చేసిన ఆర్టీసీ. పోలీసులు, భద్రతా సిబ్బంది కోసం 80 బస్సులు ఏర్పాటు చేసిన ఆర్టీసీ. పూర్తి ఫిట్?నెస్ బస్సులను అందుబాటులో ఉంచాలని అధికారులకు ఆదేశాలు.

# ఆంధ్రప్రదేశ్ హైకోర్టుకు ముగ్గురు న్యాయమూర్తుల బదిలీ.




**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్**

అక్టోబర్ 14 గుజరాత్ హైకోర్టు నుంచి జస్టిస్ మానవేంద్రనాథ్‌రాయ్ బదిలీ. అలహాబాద్ హైకోర్టు నుంచి జస్టిస్ దూండి రమేష్ బదిలీ.. కలకత్తా హైకోర్టు నుంచి జస్టిస్ సుబేందు సమంత బదిలీ. ముగ్గురు జడ్జిలను ఏపీ హైకోర్టుకు బదిలీ చేయాలని గతంలో కొలీజియం సిఫారసు. సుప్రీంకోర్టు కొలీజియం సిఫారసు మేరకు బదిలీకి రాష్ట్రపతి ఆమోదం. రాష్ట్రపతి ఆమోదం మేరకు బదిలీ ఉత్తర్వులు జారీ. గుజరాత్ హైకోర్టు నుంచి జస్టిస్ మానవేంద్రనాథ్‌రాయ్ బదిలీ అలహాబాద్ హైకోర్టు నుంచి జస్టిస్ దూండి రమేష్ బదిలీ.. కలకత్తా హైకోర్టు నుంచి జస్టిస్ సుబేందు సమంత బదిలీ.

ముగ్గురు జడ్జిలను ఏపీ హైకోర్టుకు బదిలీ చేయాలని గతంలో కొలీజియం సిఫారసు. సుప్రీంకోర్టు కొలీజియం సిఫారసు మేరకు బదిలీకి రాష్ట్రపతి ఆమోదం. రాష్ట్రపతి ఆమోదం మేరకు బదిలీ ఉత్తర్వులు జారీ.

# మావోయిస్టు అగ్రనేత మల్లోజుల లొంగుబాటు




హైదరాబాద్ న్యూస్ అక్టోబర్ 14 మావోయిస్టు అగ్రనేత మల్లోజుల వేణుగోపాల్ లొంగిపోయాడు. 60 మందితో కలిసి గడ్చిరోలి పోలీసుల ఎదుట

లొంగిపోయినట్లు అధికారులు తెలిపారు. ఈ విషయాన్ని ఛత్తీస్‌గఢ్ ఉప ముఖ్యమంత్రి విజయ్‌శర్మ ధ్రువీకరించారు.

# దోమలతో అల్లాడుతున్న హాస్టల్ పిల్లలు

తాడికొండ : బీసీ సంక్షేమ హాస్టల్‌లో విద్యార్థుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కుల వివక్ష పోరాట సంఘం (కెవిపిఎస్) రాష్ట్ర కార్యదర్శి ఆంధ్ర మాల్యాద్రి డిమాండ్ చేశారు. నియోజకవర్గ కేంద్రమైన తాడికొండలోని బీసీ హాస్టల్‌ను ప్రజాసంఘాలు మంగళవారం పరిశీలించాయి. విద్యార్థులతో నాయకులు మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాల్యాద్రి మాట్లాడుతూ హాస్టల్‌కు చెందిన విద్యార్థులు డిగ్రీ, ఇంటర్మీడియట్, బీటెక్ చదవడానికి గుంటూరు, లాం, మోతడక ప్రాంతాలకు బస్సులో వెళ్తున్నారని, కాలేజీ వేళల్లో బస్సు సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెప్పారు. తాడికొండలో బస్సులు ఆపడం లేదని గుంటూరు డిపోకు వెళ్లి విద్యార్థులు గత అక్టోబర్‌లో ఫిర్యాదు చేసినా ఇప్పటికీ సమస్య పరిష్కారం కాలేదని అన్నారు. హాస్టల్ ప్రాంగణంలో దోమల అధికంగా ఉన్నాయని, ప్రభుత్వం అందించాల్సిన దుప్పట్లను ఇప్పటివరకు అందించలేదని విద్యార్థులు తమ దృష్టికి తెచ్చారని చెప్పారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ కొంతమంది విద్యార్థులకు అందలేదని, దీనివలన కాలేజీ యాజమాన్యం విద్యార్థులపై తీవ్ర ఒత్తిడి తెస్తోందని తెలిపారు. హాస్టల్లో 50 మంది విద్యార్థులుండగా మూడు బాత్రూములే ఉన్నాయని, అవి అదనంగా మరికొన్ని నిర్మించాలని డిమాండ్ చేశారు. ఆహారం రుచికరంగా లేకపోవడం, సరిగ్గా ఉడకపోవడం వల్ల ఆరోగ్య సమస్యలు వస్తున్నాయన్నారు.

# జనవరిలో డీఎస్సీ నోటిఫికేషన్!



ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ అక్టోబర్ 14

వచ్చే జనవరిలో డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయనున్నట్లు విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ తెలిపారు. నవంబర్ చివర్లో టెట్ నోటిఫికేషన్ రిలీజ్ చేస్తామని వెల్లడించారు. ఏటా డీఎస్సీ నిర్వహిస్తామనే మాటకు కట్టుబడి ఉన్నట్లు స్పష్టం చేశారు. మార్చిలో డీఎస్సీ, స్పెషల్ డీఎస్సీ పరీక్షలు నిర్వహించనున్నట్లు చెప్పారు. అభ్యర్థులు తమ చదువును కంటిన్యూ చేస్తే తప్పకుండా విజయం సాధించవచ్చు.

# బీజేపీ బలమైన రాజకీయ ప్రత్యర్థి బీజేపీ పనితీరుపై అసదుద్దీన్ ఒవైసీ ప్రశంసలు



హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 14

బీజేపీని 'బలమైన రాజకీయ ప్రత్యర్థి' అని ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఓవైసీ పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో ఆ పార్టీ, నేతలు కార్యకర్తలు రాత్రింబవళ్లు పని చేస్తారని ప్రశంసించారు. బీజేపీని ఓడించడం అంత సులువు కాదు. తాను అనుకున్న పనిని రెప్పపాటు కాలంలో చేయగలదు. ప్రతిపక్షాలు బీజేపీని ఎదుర్కోవాలంటే దాని ప్రతి కదలికపై అప్రమత్తంగా ఉండాలి" అని ఏఎన్ఐ వార్తాసంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో అన్నారు. అలాగే, బిహార్‌లో ఓటరు జాబితా సవరణ ప్రక్రియపై అసహనం వ్యక్తం చేశారు. ఈ అంశంపై తమ పార్టీ సుప్రీం కోర్టును ఆశ్రయించినట్లు తెలిపారు. రాహుల్ గాంధీ 'ఓట్ చోరి' ఆరోపణలపై.. ఆయన తరపున మాట్లాడలేనని, కానీ బీజేపీలా పోరాట పటిమను చూపకపోతే ఆ పార్టీని ఓడించలేమని ఓవైసీ అన్నారు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక. కాంగ్రెస్ ఓటమే లక్ష్యంగా నిరుద్యోగుల వ్యూహం

ఉద్యోగాల భర్తీలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని నిరుద్యోగుల ఆగ్రహం
జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో 1000 మందితో నామినేషన్లు వేసేందుకు సన్నాహాలు
కాంగ్రెస్ అభ్యర్థిని ఓడించడమే లక్ష్యమని ప్రకటించిన నిరుద్యోగ జేఏసీ
ఉస్మానియా యూనివర్సిటీలో నిరుద్యోగ జేఏసీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం
గ్రూప్-1 అక్రమాలపై సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో అఖిలపక్ష సమావేశం
నిరుద్యోగుల పోరాటాన్ని అణిచివేస్తే ఉద్యమం తప్పదని నేతల హెచ్చరిక




హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 14

తెలంగాణలో అధికార కాంగ్రెస్ పార్టీకి నిరుద్యోగుల నుంచి తీవ్ర నిరసన సెగ తగులుతోంది. ఉద్యోగాల కల్పనలో ప్రభుత్వం విఫలమైందంటూ మండిపడుతున్న నిరుద్యోగ యువత, తమ నిరసనను వినూత్న రీతిలో తెలియజేసేందుకు సిద్ధమయ్యారు. రానున్న జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో ఏకంగా 1000 మంది నిరుద్యోగులు నామినేషన్లు దాఖలు చేసి, కాంగ్రెస్ అభ్యర్థి ఓటమే లక్ష్యంగా పనిచేస్తామని తెలంగాణ నిరుద్యోగ జేఏసీ ప్రకటించింది.

సోమవారం ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల వద్ద నిరుద్యోగ జేఏసీ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జేఏసీ చైర్మన్ కందరపల్లి కాశీనాథ్ మాట్లాడుతూ, "రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్, ఇంతవరకు ఒక్క జనరల్ నోటిఫికేషన్ కూడా విడుదల చేయకుండా నిరుద్యోగులను మోసం చేసింది" అని తీవ్రంగా విమర్శించారు. ఈ నిరసన కార్యక్రమంలో జేఏసీ వైస్ చైర్మన్ భూక్యా కుమార్, జనరల్ సెక్రటరీ ఆర్.కె.వన్నార్ చోళ పాల్గొన్నారు.

మరోవైపు సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో గ్రూప్-1 పరీక్షల్లో జరిగిన అక్రమాలపై అఖిలపక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ నేత రాకేష్ రెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వం గ్రూప్-1 ప్రక్రియను మరింత జఠిలం చేస్తోందని ఆరోపించారు. మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజ్ మాట్లాడుతూ, నిరుద్యోగులకు అన్యాయం చేస్తున్న కాంగ్రెస్ పార్టీని ఉప ఎన్నికలో చిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు. దేశమంతా రాహుల్ గాంధీ ఓటు చోరీ గురించి మాట్లాడుతుంటే, తెలంగాణలో ఉద్యోగాల చోరీ జరుగుతోందని పలువురు వక్తలు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం నిరుద్యోగుల పోరాటాన్ని అణిచివేయాలని ప్రయత్నిస్తే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో వివిధ పార్టీల నేతలు, కోచింగ్ సెంటర్ల నిర్వాహకులు పాల్గొన్నారు.

# ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో కీలక పరిణామం



హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 14

చోటుచేసుకుంది. సిట్ అధికారులు అడిగిన సమాచారం ప్రధాన నిందితుడు ప్రభాకర్ రావు ఇవ్వాల్సిందేనని సుప్రీంకోర్టు ఆదేశించింది. ఈ కేసులో క్లౌడ్, యాపిల్ క్లౌడ్ సమాచారం ఇవ్వాలని తెలిపింది. వారి యూజర్ నేమ్, పాస్వర్డ్ సమాచారం ఇవ్వాలని పేర్కొంది. సమాచారం చెరిపేందుకు యత్నించినట్లు తేలితే తదుపరి చర్యలపై నిర్ణయం తీసుకుంటామని కోర్టు వెల్లడించింది.

# బస్సులు నడవొద్దు.. షాపులు తెరవొద్దు.. బంద్?కు సహకరించాలని బీసీ జేఏసీ పిలుపు




హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 14

బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు ఇచ్చిన స్టేను నిరసిస్తూ ఈ నెల 18న తలపెట్టిన రాష్ట్ర బంద్?ను విజయవంతం చేయాలని తెలంగాణ బీసీ జేఏసీ పిలుపునిచ్చింది.బి బస్సులు నడవొద్దు.. విద్యాసంస్థలు తెరవొద్దు.. వ్యాపార సముదాయాలు స్వచ్ఛందంగా బంద్ చేయాలని కోరింది. గన్ పార్క్ అమరవీరుల స్థూపం వద్ద బంద్?కు సంబంధించిన వాల్ పోస్టర్?ను జేఏసీ చైర్మన్ ఆర్ కృష్ణయ్య , వైస్ చైర్మన్ వీజీఆర్ నారగొని, వర్కింగ్ చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్ , కో చైర్మెన్ రాజారామ్ యాదవ్ కలిసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈ బంద్ తో బీసీల సెగ కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలకు తెలిసేలా బీసీలు కదిలిరావలని పిలుపునిచ్చారు. ఆర్టీసీ యాజమాన్యంతో పాటు, విద్యాసంస్థలు , వ్యాపార సముదాయాలు స్వచ్ఛందంగా బంద్ కు సహకరించాలని కోరారు. బంద్ కు మద్దతుగా అన్ని రాజకీయ పార్టీ నాయకులను కలుస్తామన్నారు. మద్దతు ఇవ్వని పార్టీలకు బీసీల ఓట్లు అడిగే హక్కు లేదన్నారు. జేఏసీ నాయకులు గుజ్జ కృష్ణ , గుజ్జ సత్యం, కుందారపు గణేష్ చారి, కుల్కచర్ల శ్రీనివాస్, వేముల రామకృష్ణ , నీల వెంకటేశ్, శ్యామ్ కుర్మ , విజయ్, లింగం గౌడ్, జిల్లపల్లి అంజి తదితరులు పాల్గొన్నారు....

# ఊపందుకున్న వైన్స్ షాపుల దరఖాస్తులు శంషాబాద్ ఎక్సైజ్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ దేవేందర్‌రావు

## ఈ నెల 18 టెండర్ల దరఖాస్తుకు చివరి తేది




హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 14

రంగారెడ్డి జిల్లాలో వైన్స్?షాపుల దరఖాస్తులు ఊపందుకున్నాయని శంషాబాద్ ఎక్సైజ్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ దేవేందర్‌రావు తెలిపారు.

ఆయన మాట్లాడుతూ..

శంషాబాద్ మండలంలో 40 వైన్స్ షాపులు ఉండగా 290 దరఖాస్తులు, శేర్లింగంపల్లిలో 44 షాపులకు 570, చేవెళ్లలో 27 షాపులకు 52, సరూర్ నగర్‌లో 32 షాపులకు 117, హయత్ నగర్‌లో 28 షాపులకు 90, షాద్?నగర్‌లో 28 షాపులకు 23, మహేశ్వరంలో 14 షాపులకు 40, ఇబ్రహీంపట్నంలో 19 షాపులకు 28, అమ్మ నగర్‌లో 17 షాపులకు 25 దరఖాస్తులు వచ్చాయి

# సిసిఐ ద్వారా పత్తి కొనుగోలుకు ఏర్పాట్లు

గుంటూరు : రైతులకు ఇబ్బంది లేకుండా కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సిపిఐ) ద్వారా పత్తి కొనుగోలుకు ఏర్పాట్లు చేసినట్లు జిల్లా కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా తెలిపారు. వట్టిచెరుకూరు మండలం కూర్నూతల గ్రామంలో సిసిఐ పత్తి కొనుగోలుకు నోటిఫై చేసిన గాయత్రి కాటన్ ప్రెస్సింగ్ మిల్లు వద్ద పత్తి కొనుగోలు సన్నద్ధత ఏర్పాట్లను కలెక్టర్ మంగళవారం పరిశీలించారు. మిల్లు సమీపంలో సాగులో ఉన్న పత్తి పంటను, పరిశీలించి, పంట పరిస్థితిని, సాగు ఖర్చులు, దిగుబడి తదితర వివరాలను రైతుల ద్వారా తెలుసుకున్నారు. పత్తిపంట సాగు వివరాలను రైతులు కలెక్టర్‌కు తెలియజేస్తూ రెండు, మూడు వారాల్లో పత్తి మొదటి కోతకు సిద్ధమవుతుందని, దిగుబడినిబట్టి మూడు నాలుగు కోతలు తీసుకునే అవకాశం ఉంటుందని చెప్పారు. ఇటీవల వర్షాల వల్ల పత్తి దిగుబడి కొంత తగ్గే అవకాశం ఉందని, ఎకరాకు సాగు ఖర్చులు రూ.50 వేల వరకు అవుతున్నాయని తెలిపారు. కోస్తాంధ్రాలో వాతావరణ పరిస్థితుల వల్ల తేమ శాతం ఎక్కువగా ఉంటుందని సీసీఐ పత్తి కొనుగోలుకు నిర్దేశించిన 6.5శాతం తేమను 15 శాతానికి పెంచాలని కలెక్టర్‌ను రైతులు కోరారు. అనంతరం గాయత్రి కాటన్ ప్రెస్సింగ్ మిల్లులో జిన్నింగ్ మిషన్ల ద్వారా పత్తినుంచి దూదిని తీసే ప్రక్రియను, ప్రెస్సింగ్ యూనిట్ ద్వారా దూదిని బేళ్లుగా కట్టే విధానాన్ని కలెక్టర్ పరిశీలించారు. సీసీఐ ద్వారా ప్రత్తి కొనుగోలుకు సంబంధించి సన్నద్ధత ఏర్పాట్లు గురించి వ్యవసాయ శాఖ, మార్కెటింగ్ శాఖ, కాటన్ మిల్లుల నిర్వాహకులతో చర్చించి సూచనలు చేశారు. మిల్లుల నిర్వాహకులు మాట్లాడుతూ జిన్నింగ్ మిల్లులకు విద్యుత్ ఛార్జీలు తగ్గించాలని, తెలంగాణ నుంచి తీసుకువచ్చే పత్తికి మార్కెట్ సెస్ రాయితీ ఇవ్వాలని ప్రభుత్వానికి తెలియజేయాలని కలెక్టర్‌ను కోరారు.

# జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ఓటమికి కారణాలు కేటీఆర్ అప్పుడే చెప్పేస్తున్నారా?



హైదరాబాద్ నివాస్ న్యూస్

అక్టోబర్ 14 ఎన్నికల సమయంలో రాజకీయ నేతల వ్యూహాలు రివర్స్ అవకుండా ఉండకూడదంటే చాలా పక్కాగా ఉండాలి. ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైన తరవాత అనుమానాలు వ్యక్తం చేయడం, వేల కొద్దీ దొంగ ఓట్లు చేర్చారని ప్రచారం చేయడం, అధికారులు అధికార పార్టీకి తొత్తులుగా ఉంటున్నారని చెప్పడం వంటివి ఓటమికి కారణాలుగా ప్రచారంలోకి వెళ్లిపోతాయి. ఇప్పుడు కేటీఆర్ అదే చేస్తున్నారు. జూబ్లిహిల్స్ నియోజకవర్గంలో ఇరవై వేల దొంగ ఓట్లు చేర్చారని చెప్పి కేటీఆర్..నేరుగా సీఈవోకు ఫిర్యాదు చేశారు. దానికి ప్రాతిపదిక ఏమిటంటో ఓ ఇంట్లో నలభై ఓట్లు ఉన్నాయని.. అవన్నీ దొంగ ఓట్లేనని ఆయన వాదన. రాహుల్ గాంధీ ఓట్ల చోరీ గురించి ప్రచారం చేస్తున్నారని కానీ జూబ్లిహిల్స్ లో కాంగ్రెస్ పార్టీ ఓట్ల చోరీ చేసిందని ఆయన అంటున్నారు. కేటీఆర్ ఇప్పటికే తన ప్రచారానికి హైడ్రాను ఆయుధంగా వాడుకుంటున్నారు. తమకు ఓటేయడం వల్ల ఏం జరుగుతుందో చెప్పడం లేదు. కాంగ్రెస్ కు ఓటేస్తే హైడ్రా వస్తుందని ఇళ్లు కూల్చేస్తుందని భయపెట్టేందుకు ప్రయత్నిస్తున్నారు. కాంగ్రెస్ కు ఓటు వేయవద్దని చెబుతున్నారు. ఆ వ్యతిరేకతతో తమకు ఓట్లు పడతాయని అనుకుంటున్నారు. ఇలా పూర్తిగా కేటీఆర్ నెగెటివ్ పద్దతిలో జూబ్లిహిల్స్ ప్రచారం చేయడం .. కాస్త తేడాగానే ఉంది. కాంగ్రెస్ పార్టీకి గతంలో ఎప్పుడూ లేనంత బలమైన అభ్యర్థి దొరికాడన్న ప్రచారం జరుగుతున్న తరుణంలో.. కేటీఆర్, హరీష్ రావు ..డిఫెన్సివ్ రాజకీయాలు చేస్తే.. కోలుకోవడం కష్టమవుతుంది

# పీఎం కిసాన్‌లో భారీ అక్రమాలు రాష్ట్రాలకు కీలక ఆదేశాలు

పీఎం కిసాన్ పథకంలో వెలుగుచూసిన భారీ అక్రమాలు
ఒకే ఇంట్లో భార్యాభర్తలిద్దరూ అక్రమంగా లబ్ధి
దాదాపు 18 లక్షల జంటలు అనర్హులని తేల్చిన కేంద్రం
తనిఖీలు పూర్తి చేయాలని రాష్ట్రాలకు ఈ నెల 15 డెడ్‌లైన్
అక్రమాలకు అడ్డుకట్ట వేసేందుకు కేంద్రం కఠిన చర్యలు

ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్

అక్టోబర్ 14 కేంద్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి (పీఎం-కిసాన్) పథకంలో భారీగా అక్రమాలు వెలుగులోకి వచ్చాయి. అర్హత లేని లక్షలాది మంది ఈ పథకం ద్వారా లబ్ధి పొందుతున్నట్లు కేంద్ర వ్యవసాయ-రైతు సంక్షేమ శాఖ నిర్వహించిన తనిఖీల్లో తేలింది. ముఖ్యంగా ఒకే కుటుంబంలో భార్యాభర్తలిద్దరూ పెట్టుబడి సాయం అందుకుంటున్న 31.01 లక్షల అనుమానాస్పద కేసులను అధికారులు గుర్తించారు. ఈ వ్యవహారంపై తీవ్రంగా స్పందించిన కేంద్ర ప్రభుత్వం, అనర్హుల ఏరివేతకు రంగంలోకి దిగింది. గుర్తించిన అనుమానాస్పద కేసుల జాబితాను ఆయా రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు పంపి, క్షేత్రస్థాయిలో తనిఖీలు చేపట్టాలని ఆదేశించింది. ఇప్పటివరకు 19.02 లక్షల మంది లబ్ధిదారులను పరిశీలించగా, వారిలో ఏకంగా 17.87 లక్షల మంది (93.98 శాతం) భార్యాభర్తలు ఇద్దరూ ప్రయోజనం పొందుతున్నట్లు నిర్ధారణ అయింది. ఈ తనిఖీల ప్రక్రియను బుధవారం (అక్టోబర్ 15) లోగా పూర్తిచేసి నివేదిక ఇవ్వాలని కేంద్రం అన్ని రాష్ట్రాలకు గడువు విధించింది.

నిబంధనలకు విరుద్ధంగా లబ్ధి





పీఎం-కిసాన్ మార్గదర్శకాల ప్రకారం, ఒక రైతు కుటుంబంలో భార్య లేదా భర్త.. ఎవరో ఒకరు మాత్రమే పెట్టుబడి సాయం పొందడానికి అర్హులు. కానీ ఈ నిబంధనను చాలామంది ఉల్లంఘిస్తున్నట్లు స్పష్టమైంది. అంతేకాకుండా, ఒకే కుటుంబంలోని మైనర్ పిల్లలు, ఇతర సభ్యులు లబ్ధి పొందుతున్న 1.76 లక్షల కేసులను కూడా కేంద్రం గుర్తించింది. వారసత్వంగా కాకుండా ఇతర మార్గాల్లో భూమిని పొందిన 8.11 లక్షల మంది అనర్హులు కూడా ఈ పథకం కింద డబ్బులు తీసుకుంటున్నారని వెల్లడైంది. భూమి అమ్మిన తర్వాత కూడా పాత యజమానులు, కొత్త యజమానులు ఇద్దరూ లబ్ధి పొందుతున్న 8.11 లక్షల కేసులు కూడా బయటపడ్డాయి.

అక్రమాలకు అడ్డుకట్ట

ఇలాంటి లోపాలను సరిదిద్దేందుకు కేంద్ర ప్రభుత్వం కఠిన చర్యలు ప్రారంభించింది. భవిష్యత్తులో అక్రమాలకు తావులేకుండా ఈ ఏడాది జనవరి 1 నుంచి కొత్తగా దరఖాస్తు చేసుకునే వారికి రైతు గుర్తింపు కార్డును తప్పనిసరి చేసింది. చిన్న, సన్నకారు రైతులకు పెట్టుబడి సాయం అందించే లక్ష్యంతో 2019 ఫిబ్రవరిలో ప్రారంభమైన ఈ పథకం కింద కేంద్రం ఏటా రూ.6 వేలను మూడు విడతల్లో నేరుగా రైతుల ఖాతాల్లో జమ చేస్తోంది. ఇప్పటివరకు 20 విడతల్లో రూ.3.90 లక్షల కోట్లను పంపిణీ చేసింది. తదుపరి విడత నిధులను దీపావళిలోగా దేశవ్యాప్తంగా ఉన్న అర్హులైన రైతులకు విడుదల చేసే అవకాశం ఉంది.


# ప్రజలారా ఆనాటి శాసనసభ్యులు గుమ్మడి నరసయ్య-జీవిత విధానాన్ని చూడండి



నివాస్ న్యూస్: పాలవంచ అక్టోబర్,15

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాలవంచ నియోజకవర్గంలో శాసనసభ్యులు గుమ్మడి నరసయ్య జీవిత విధానం ఒక్కసారి చూడండి! నేటి రాజకీయ నాయకులను ఒక్క సారి చూడండి ఈ శాసన సభ్యులను చూసారా ప్రజా క్షేత్రంలో 5.సార్లు శాసన సభ్యులుగా గెలిచిన ఈయన వినియం చూడండి. ఒక్కసారి గెలిస్తేనే పదులలో వాహనాలు, ఇష్టానుసారంగానిర్ణయాలు. కంటి పరీక్షల కోసం క్యూ లైన్‌లో మాజీ శాసనసభ్యులు గుమ్మడి నర్సయ్య 5.సార్లు శాసన సభ్యులుగా గెలిచినా నిరాడంబర జీవనం గడిపే ఇల్లెందు మాజీ శాసనసభ్యులు గుమ్మడి నర్సయ్య ఏళ్లు గడుస్తున్నా అదే ఒరవడి సాగిస్తున్నారు. సైకిల్‌పై వెళ్లడం,ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించడం వంటివి ఆయన విషయంలో సర్వ సాధారణంగా కనిపిస్తాయి. ఈ క్రమంలోనే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ లోని ఎల్‌వీ ప్రసాద్ ఆస్పత్రిలో కంటి పరీక్షల కోసం బుధవారం ఆయన వచ్చారు. అక్కడ అందరితో పాటే ఓపీ చీటీ తీసుకుని వైద్యుల గది ముందు క్యూలో వేచి ఉండి తన వంతు వచ్చాక కంటి పరీక్ష చేయించుకున్నారు. వార్డు మెంబర్,ఎంపీటీసీలే హంగూ ఆర్భాటాలతో జీవిస్తుండగా 25,ఏళ్లు శాసనసభ్యులుగా కొనసాగిన గుమ్మడి నర్సయ్య అందుకు విరుద్ధంగా ఆ నడివిడక ఆయన తీరు చూసి పలువురు అభినందించారు.

# కాలేజీ నచ్చలేదని లేఖ రాసి ఇంటర్ విద్యార్థి మిస్సింగ్




**నిజామాబాద్ జిల్లా నివాస్ న్యూస్ అక్టోబర్ 14**

నిజామాబాద్ జిల్లా బోధన్‌లో విజేత జూనియర్ కాలేజీలో ఇంటర్ ఫస్ట్ ఇయర్ చదువుతున్న అర్జున్ మిస్సింగ్ కాలేజీ నచ్చలేదు, నన్ను వెతకొద్దు అంటూ లేఖ రాసి కాలేజీ హాస్టల్ నుంచి వెళ్లిపోయిన అర్జున్ తల్లిదండ్రుల ఫిర్యాదుతో అర్జున్ కోసం గాలిస్తున్న పోలీసులు.


# సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో భారీగా గంజాయి చాక్లెట్ల పట్టివేత (వీడియో)



**సికింద్రాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 14**

తెలంగాణ సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లోని ప్లాట్‌ఫారమ్ 10పై ఎస్టీఎఫ్ డీ టీమ్ తనిఖీలు నిర్వహించగా, 1.600 కేజీల గంజాయి చాక్లెట్లు ఉన్న సంచిని గుర్తించారు. గంజాయి చాక్లెట్లు తీసుకొచ్చిన వ్యక్తి ఎక్సైజ్ పోలీసులను చూసి పరారీ అయ్యాడు. పట్టుకున్న గంజాయి చాక్లెట్లను సికింద్రాబాద్ ఎక్సైజ్ స్టేషన్‌లో అప్పగించారు.

# హైదరాబాద్ శివారులో రేవ్ పార్టీ కలకలం



**హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 14**

మహేశ్వరంలోని కే. చంద్రారెడ్డి రిసార్ట్ పై దాడులు నిర్వహించిన రాచకొండ ఎస్ఓటీ పోలీసులు ఏపీకి చెందిన ఫర్టిలైజర్ కంపెనీ పార్టీ ఏర్పాటు చేసినట్లు గుర్తింపు వివిధ డీలర్లకు పార్టీ ఏర్పాటు చేసిన ఫర్టిలైజర్ కంపెనీ ఇందులో 14 మంది మహిళలతో సహా మొత్తం 50 మంది ఉద్యోగులు ఉన్నట్లు గుర్తించిన పోలీసులు పార్టీలో లిక్కర్‌తో పాటు అమ్మాయిలను అదుపులోకి తీసుకున్న పోలీసులు.

# అవినీతి నిరోధక శాఖ అధికారులకు పట్టుబడ్డ లైన్ మెన్



**వంగూరు నివాస్ న్యూస్ అక్టోబర్ 14**

వంగూరు, ఫిర్యాదుధారునికి చెందిన వ్యవసాయ క్షేత్రంలో ఒక ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేయడానికి"ఫిర్యాదుధారుని నుండి రూ. 15,000/-లంచం తీసుకుంటూ తెలంగాణ అనిశా అధికారులకు నాగర్ కర్నూల్ జిల్లా వంగూర్ మండలంకు చెందిన మాచినోనిపల్లి గ్రామ. టి జి ఎస్ పి డి సి ఎల్, లైన్ మెన్ – తోట నాగేంద్ర. పట్టుబడ్డాడు.

ఈ సందర్భంగా ఏసీబీ అధికారులు మాట్లాడుతూ

ఒకవేళ ఏ ప్రభుత్వ సేవకుడు అయినా లంచం అడిగినట్లయితే ప్రజలు తెలంగాణ అవినీతినిరోధకశాఖ వారి "టోల్ ఫ్రీ నెంబర్ 1064 కు డయల్ చేయండి". అంతే కాకుండా వివిధ సామాజిక మాధ్యమాలయిన "వాట్సాప్ ( 9440446106) ఫేస్ బుక్ (Telangana ACB), ఎక్స్ (@TelanganaACB) మరియు వెబ్ సైట్ (acb.telangana.gov.in) ద్వారా కూడా తెలంగాణ అనిశా ను సంప్రదించ వచ్చునని "ఫిర్యాదుధారుల / బాధితుల వివరములు గోప్యంగా ఉంచబడతాయన్నారు.


# శృంగవరపుకోట గూగుల్ రాక..ఉత్తరాంధ్ర జోష్



**ఎస్ కోటబీవిశాఖ జిల్లా నివాస్ న్యూస్ అక్టోబర్ 14**

నారా లోకేష్ ఏదైనా చెప్పాడంటే చేసి తీరుతాడని అంటున్న తెలుగు తమ్ముళు ఒప్పంద పత్రాలపై సంతకంతో ఉత్తరాంధ్ర నిరుద్యోగ యువత కేరింత..మంత్రి నారా లోకేష్ కృషి బేస్.. శృంగవరపుకోట పట్టణ కేంద్రంలో బాణసంచా కాల్చి పెద్ద ఎత్తున ముందస్తుగా దీపావళి సంబరాలు / అభినందనలు తెలిపిన కూటమి పార్టీల నాయకులు/ కార్యకర్తలు.

# జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఎన్నికల్లో మాగంటి సునీత కు బి ఫామ్



**హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 14**

జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉప ఎన్నికలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న శ్రీమతి మాగంటి సునీతకు బి ఫామ్ అందచేసిన పార్టీ అధినేత కేసీఆర్

# దీపావళి బాణాసంచా షాపుల లైసెన్స్-అగ్ని ప్రమాదాల నివారణ-విధానాలు- అధికారులతో సమీక్ష సమావేశం

**నిర్వహించిన రెవెన్యూ డివిజన్ అధికారి కే.మాధురి!**
**ఈ నిబంధనలో ఏమైనా లోపాలు ఉన్న యెడల శాఖ పరమైన చర్యలు తప్పవు-రెవెన్యూ డివిజన్ అధికారి-కే.మాధురి**



నివాస్ ప్రతినిధి మెహర్ బాబా తిరువూరు న్యూస్:అక్టోబర్,15 తిరువూరు డివిజన్ రెవెన్యూ అధికారి కార్యాలయములో రానున్న దీపావళి పండుగ సందర్భంగా బాణాసందా లైసెన్సుల జారీ విషయమై తిరువూరు డివిజన్ రెవిన్యూ అధికారి కె.మాధురి డివిజన్ లో అన్ని తహశీల్దార్లు,మండల పరిషద్ అభివృద్ధి అధికారులు,మున్సిపల్ కమిషనర్,సర్కిల్ ఇన్స్పెక్టర్ తిరువూరు,స్టేషన్ హౌస్ ఆఫీసర్లు,దీ,అఫ్స్ పీడీసీల్,స్టేషన్ ఫైర్ ఆఫీసర్లు,మరియు వైద్య అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.

తాత్కాలిక బాణాసంచా విక్రయించుట కొరకు లైసెన్సు పొందు నిమిత్తం ఏ.ఏ.అధికారుల వద్ద ఎటువంటి ధ్రువపత్రములు తీసుకోవాలో తెలిపియున్నారు. ఈ సమావేశములో తాత్కాలిక బాణాసంచా విక్రయ షాపుల వద్ద సురక్షిత మైన ప్రదేశం లో బాణాసంచా నిల్వ ఉంచవలసినదిగా,ఫైర్ ఎకింగ్విషర్,బకెట్ నీరు,ఇసుక బకెట్లు తప్పనిసరిగా ఉండాలని, పొగ త్రాగడం నిషేదించవలసినదిగా,సిబ్బందికి అగ్నిప్రమాదం జరిగినప్పుడు ఎలా స్పందించాలో ముందుగానే సంబందిత ఫైర్ డిపార్టుమెంటు వారికి శిక్షణ ఇవ్వవలసినదిగా ఆదేశించియున్నారు. ప్రమాదవశాత్తు బాణసంచా వలన కలిగే గాయాలపై ఎలా స్పందించాలోఏ విధమైన వైద్యం తీసుకోవాలో తెలిపియున్నారు. బాణసందా చేతితో కాల్చువద్దని, సింథటిక్ దుస్తులు ధరించకూడదని,బాణాసంచాల విక్రయ షాపుల వద్ద ఎటువంటి ప్రమాదములు జరగకుండా సంబందిత శాఖలను రెవెన్యూ, ఫైర్,పోలీసు,మున్సిపల్ అధికారుల బృందం లను సమన్వయము చేసుకొని రోజువారీగా పరిశీలనలు చేయాలనియు ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా తగు చర్యలు తీసుకొనవలసినదిగా సంబందిత అధికారులను ఆదేశించియున్నారు. ఈ విషయంలో ఏమైనా అలసత్వము ప్రదర్శించినయడల శాఖా పరమైన చర్యలు తీసుకొనబడునని ఆదేశించియున్నారు. ఈ కార్యక్రమములో. తిరువూరు,డివిజన్లోని అన్ని మండలాల తాసిల్దార్లు,పరిషత్ అభివృద్ధి అధికారులు,మున్సిపల్ కమిషనర్,సర్కిల్ ఇన్స్పెక్టర్, తిరువూరు డివిజన్.స్టేషన్ హౌస్ ఆఫీసర్లు,డివిజన్ ఫైర్ ఆఫీసర్లు, మరియు వైద్య అధికారులు, తదితరులు పాల్గొనియున్నారు.

# అరవై కేజీల గంజాయి పట్టివేత





నివాస్ న్యూస్ ప్రతినిధి పాల్వంచ: 14-10-2025 నాడు సాయంత్రం సుమారు మూడు గంటల సమయంలో పాల్వంచ లారీ అసోసియేషన్ హాల్ దగ్గరలో గల ఒక మెకానిక్ షాపు ఎదురుగా ఒక బెలోనో కారు OD 30 G 8729 నుంచి మంటలు వస్తుండగా అక్కడే ఉన్న మెకానిక్ షాప్ వారు మరియు స్థానికులు అట్టి కారులో మంటలు ఆర్పి వేసి కారు యొక్క బానేట్ ఓపెన్ చేసి చూడగా కారులో కొన్ని గంజాయి ప్యాకెట్లు కాలిపోయి కనిపించగా, వెంటనే కారులో ప్రయాణిస్తున్న ఒక ఆడ వ్యక్తి, మరొ ఇద్దరు మగ వ్యక్తులు అక్కడి నుంచి పారిపోగా, అక్కడ ఉన్న స్థానికుల సమాచారం మేరకు పాల్వంచ టౌన్ పోలీసు వారు అక్కడికి వెళ్లి పరిశీలించి ఆ కారును మరియు కారులో ఉన్న గంజాయిను స్వాధీనం చేసుకోవడం జరిగింది, ఇట్టి కారులో సుమారు 60 కేజీల గంజాయి ప్యాకెట్ల రూపంలో, కారు బానేట్ మరియు కారు డిక్కీలో నుంచి స్వాధీనం చేసుకోబడింది, ఈ విషయంలో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నాము అని సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ పాల్వంచ టౌన్ కే.సుమన్ తెలిపారు.

# విశాఖలో గూగుల్ ఏఐ హబ్ ఓ మైలురాయి


Sundar Pichai
@sundarpichai

Great to speak with India PM @narendramodi @OfficialINDIAai to share our plans for the first-ever Google AI hub in Visakhapatnam, a landmark development.

This hub combines gigawatt-scale compute capacity, a new international subsea gateway, and large-scale energy infrastructure. Through it we will bring our industry-leading technology to enterprises and users in India, accelerating AI innovation and driving growth across the country.

12:29 PM · Oct 14, 2025 · 37.3K Views

**ఢిల్లీ/ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ అక్టోబర్ 14**

ప్రధాని మోదీకి ఫోన్ చేసి తమ కంపెనీ తొలి ఏఐ హబ్ విశేషాలను పంచుకున్నట్లు ఎక్స్ వేదికగా వెల్లడించిన గూగుల్ సీఈఓ ఈ హబ్ లో గిగా వాట్ సామర్థ్యం ఉండే హైపర్ స్కేల్ డేటా సెంటర్, అంతర్జాతీయ సబ్ సీ గేట్ వే, భారీ స్థాయిలో ఇంధన మౌలిక సదుపాయాలు ఉంటాయన్న సుందర్ పిచాయ్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆవిష్కరణలను మరింత వేగవంతం చేస్తామని వెల్లడి.

# ఎంపీ సొంత డబ్బుతో చిన్నారికి శస్త్రచికిత్స

జంగారెడ్డిగూడెం : పట్టణంలోని పేద దళిత కుటుంబానికి చెందిన గొర్ల ముత్యాలరావు, వినీత దంపతుల ఐదు నెలల పాపకు గుండెలో రంధ్రం ఉండడంతో ఆపరేషన్ చేయాలని, ఇందుకు సుమారు రూ.నాలుగు లక్షలు అవుతాయని వైద్యులు తెలపగా ఈ విషయాన్ని టిడిపి పట్టణ అధ్యక్షులు కొండ్రెడ్డి కిషోర్ దృష్టికి తీసుకొచ్చారు. గత నెల 27న జంగారెడ్డిగూడెం పొగాకు వేలం కేంద్రాన్ని సందర్శించిన ఎంపీ మహేష్‌కుమార్ దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లారు. దీంతో సిఎంఆర్ఎఫ్ నుంచి ఎంపీ ద్వారా రూ.1.7 లక్షలు మంజూరయ్యాయి. మిగిలిన డబ్బులు లేక వైద్యం చేయించలేకపోతున్నామని తల్లిదండ్రులు కన్నీరుమున్నీరయ్యారు. ఎంపీ అప్పటికప్పుడు స్థానిక ఆసుపత్రి యాజమాన్యంతో మాట్లాడారు. డబ్బు విషయం తాను చూసుకుంటానని, ఆ చిన్నారికి వెంటనే వైద్యం చేయాలని కోరారు. ఐదు నెలల పాపాకు ఆపరేషన్ విజయవాడలోనే సాధ్యమవుతుందని స్థానిక ఆసుపత్రిలో చెప్పగా, చిన్నారిని విజయవాడ రమేష్ ఆసుపత్రికి తరలించగా అక్కడ కొన్నిరోజుల క్రితం విజయవంతంగా శస్త్రచికిత్స చేయగా సోమవారం డిశ్చార్జ్ చేశారు.

# కాకినాడ సెజ్ అవార్డు భూములు తిరిగి రైతులకే

అమరావతి బ్యూరో, కాకినాడ ప్రతినిధి : కాకినాడ సెజ్ పేరుతో రైతుల నుంచి బలవంతంగా లాక్కొన్న భూముల్లో కొన్నింటిని తిరిగి వారికే రిజిస్ట్రేషన్ చేసి అప్పగించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఇందుకు సంబంధించి రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయలక్ష్మి మంగళవారం ఆదేశాలు జారీ చేశారు. ఆయా భూముల రిజిస్ట్రేషన్లకు రిజిస్ట్రేషన్ ఛార్జీలు, స్టాంప్ డ్యూటీలు వసూలు చేయకూడదని పేర్కొన్నారు. 2,180 ఎకరాలను ప్రభుత్వం వెనక్కి ఇవ్వడం ద్వారా ఉప్పాడ, కొత్తపల్లి, తొండంగి మండలాల పరిధిలో 1,551 మంది రైతులకు లబ్ధి చేకూరుతుందని ఆమె తెలిపారు. కాకినాడ సెజ్‌కు భూములు ఇవ్వడానికి కొందరు రైతులు వ్యతిరేకించారు. అయినా, ప్రభుత్వం వారి నుంచి బలవంతంగా భూములను లాక్కొంది. ఈ భూములకు సంబంధించిన నష్టపరిహారాన్ని బ్యాంకులో జమ చేసింది. అయినా, ఆ డబ్బులను రైతులు తీసుకోలేదు.